website:www.crimecounter.in
PRGI: APTEL/25/A2478
క్రైం కౌంటర్
webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక
సంపుటి : 02 సంచిక : 328 బుధవారం ఆగస్టు 12, 2026 పేజీలు : 4 వెల : 2/-



PRGI: APTEL/25/A2478
క్రైం కౌంటర్
రిపోర్టర్లు కావలెను!
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇచ్చార్జీలు కావలెను.
సమాజ సేవే మా లక్ష్యం.. రండి! మా తోడుగా నిలవండి!!
సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

# శాంతిభద్రతలపై సీఎం సమీక్ష..

## 1300 మంది పోలీసులతో కీలక భేటీ

- శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- డీజీపీ నుంచి ఎస్‌హెచ్‌ఓ వరకు 1300 మంది అధికారులతో సమావేశం
- గంజాయి, సైబర్ క్రైమ్, మహిళలపై నేరాల కట్టడిపై ప్రధానంగా చర్చ
- పోలీస్ స్టేషన్ల పనితీరుపై నివేదికలతో సమీక్షించనున్న ముఖ్యమంత్రి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సచివాలయంలో కీలకమైన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ చరిత్రలోనే అరుదుగా, డీజీపీ స్థాయి అధికారి నుంచి క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) వరకు సుమారు 1,300 మంది అధికారులు ఈ సమావేశంలో పాల్గొనబోతుండటం గమనార్హం. ఈ సమీక్షా సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని శాంతిభద్రతలు, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న దుష్ప్రచారాలు, గంజాయి నిర్మూలన, బ్లేడ్ బ్యాచ్‌ల అరాచకాలకు అడ్డుకట్ట వేయడం వంటి కీలక అంశాలపై చంద్రబాబు చర్చించనున్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై తన వద్ద ఉన్న క్షేత్రస్థాయి నివేదికలను అధికారుల ముందుంచి, ఆయన సమగ్రంగా విశ్లేషించనున్నారు. వివిధ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు, శాంతిభద్రతల పర్యవేక్షణ తీరుతెన్నులపై ముఖ్యమంత్రి నేరుగా సమీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, చట్టాన్ని అతిక్రమించే వారిపై ఉక్కుపాదం మోపాలని, మహిళలు, బలహీన వర్గాల రక్షణకే అత్యంత ప్రాధాన్యతనివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా పోలీసు యంత్రాంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. సచివాలయంలో జరిగే ఈ సమావేశానికి పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా హాజరవుతుండగా, జిల్లా స్థాయి అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొంటారు.

# లోపాలను సరిదిద్దితేనే వైసీపీ భవిష్యత్తు!

**అమరావతి:** కూటమి పాలన రెండున్నరేళ్లు గడుస్తోంది. మరో రెండేళ్లు గట్టిగా కళ్లు మూసుకుంటే మనదే అధికారం అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే చెబుతున్నారు. ప్రధానంగా కూటమి పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందని.. ప్రజలకు ఎంతో మంచి చేసిన మనకే 11 సీట్లు ఇచ్చారని, అలాంటిది ఏమీ చేయని కూటమికి ఏ గతి పడుతుందో ఒక్కసారి ఆలోచించాలని జగన్ విజ్ఞప్తి ప్రాధాన్యం సంతరించుకుంది. కూటమిపై వ్యతిరేకతనే జగన్ నమ్ముకున్నారని అర్థమవుతోంది. ఎక్కడైనా పాలనకే వ్యతిరేకంగా ప్రజాతీర్పు ఉంటుందనడంలో సందేహం లేదు. ఇదే సందర్భంగా తనతో పాటు వైసీపీపై సానుకూలతను జనంలో ఏర్పరచుకోవాలని జగన్ ఆలోచిస్తున్నారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. కేవలం కూటమి వ్యతిరేకతపైనే అధికారం దక్కుతుందని జగన్ నమ్ముకుంటే మరోసారి రాజకీయంగా నష్టపోక తప్పదు.



### వారిని మార్చాల్సిందే...

రానున్న ఎన్నికల్లో చాలా మంది వైసీపీ పాత అభ్యర్థుల్ని మార్చాల్సిన అవసరం ఉంది. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వాళ్లంతా అరాచకాలు చేయడం వల్లే సొంత కేడర్‌కు, ప్రజలకు దూరమయ్యారనే వాస్తవాన్ని జగన్ విస్మరించకూడదు. జగన్ కేవలం బటన్ నొక్కడంపై దృష్టి సారించగా.. వైసీపీ ప్రజాప్రతినిధులు మాత్రం భూఆక్రమణలు, మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు లాంటి దోపిడీలకు తెగబడ్డారు. మళ్లీ వాళ్లనే తమ నెత్తిన రుద్దుతామంటే ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఓర్చుకునే పరిస్థితిలో లేరు. విపరీతమైన చెడ్డపేరున్న వాళ్లను తప్పకుండా మార్చాల్సిన అవసరం జగన్‌కు ఉంది. ముందుగా పార్టీ లోపాలను సరిదిద్దుకోవడంపై జగన్ శ్రద్ధ పెట్టాలి. మంచి నాయకులకు వైసీపీ బాధ్యతలు ఇస్తే, సహజంగానే ప్రభుత్వ వ్యతిరేకత కలిసొస్తుంది. ఆ దిశగా జగన్ ఆలోచించి, అడుగులు ముందుకు వేయాలని వైసీపీ శ్రేణులు కోరుకుంటున్నాయి.




### పాదయాత్ర సక్సెస్ అవుతుందా?

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ పాదయాత్ర చేయడానికి సిద్ధమవుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ ఇడుపులపాయలోని తండ్రి సమాధి దగ్గరి నుంచి ఇచ్ఛాపురం వరకూ సుదీర్ఘ పాదయాత్ర చేసిన సంగతి తెలిసిందే. జగన్ పాదయాత్రే వైసీపీ అధికారానికి దారి ఏర్పరిచింది. 151 అసెంబ్లీ, 22 లోక్‌సభ స్థానాలు వైసీపీ వశమయ్యాయంటే.. జగన్ పాదయాత్ర కీలక పాత్ర పోషించిందని చెప్పక తప్పదు. ఇప్పుడు మళ్లీ జగన్ పాదయాత్రపై దృష్టి సారించారు. ముఖ్యంగా కూటమి పాలనపై చాలా తక్కువ సమయంలోనే తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని జగన్ నమ్ముతున్నారు. ఈ దఫా వైసీపీదే అధికారమనే ధీమాలో జగన్ ఉన్నారు. అయితే చంద్రబాబు సర్కార్‌పై వ్యతిరేకతను రాజకీయంగా సొమ్ము చేసుకోవాలంటే, తాను జనంలోకి వెళ్లాలని జగన్ గట్టిగా నిర్ణయించుకున్నారు. అయితే పాదయాత్రను ఎన్నికలకు రెండేళ్ల ముందు చేపడితే బాగుంటుందని ఆయన అనుకుంటున్నారు. అందుకే జగన్ 2027లో పాదయాత్ర చేయాలని నిర్ణయించారు. అప్పటికి ప్రభుత్వంపై వ్యతిరేకత పతాకస్థాయికి చేరి ఉంటుందని భావిస్తున్నారు. ఆ సమయంలో పాదయాత్ర చేపడితే జనం పోటెత్తుతారని, ప్రత్యర్థుల గుండెల్లో గుబులు రేకెత్తించొచ్చనేది జగన్ వ్యూహంగా కనిపిస్తోంది. తన పాదయాత్రకు జనం వెల్లువెత్తితే, సహజంగానే రాజకీయ వాతావరణాన్ని తనకు అనుకూలంగా మలుచుకోవచ్చని జగన్ ఆలోచిస్తున్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందనే రాజకీయ వాతావరణాన్ని సృష్టించుకుంటే, అటూఇటూ ఉన్నోళ్లు కూడా తన వైపే మొగ్గు చూపుతారని, జగన్ వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని అనుకుంటున్నారు. తన పాదయాత్రకు అడ్డంకులు సృష్టించినా, అది ఒక రకంగా తనకు మంచిదే అని జగన్ ఆలోచనగా చెబుతున్నారు. తనపై ప్రజల్లో మరింత సానుభూతి వస్తుందని జగన్ భావిస్తున్నారు.



తిరుమలలో భారీ రద్దీ.. శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటలు

### గుసగుస..!




## మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతను ఆదుకుంటాం: మంత్రి లోకేశ్



- మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతకు మంత్రి లోకేశ్ హామీ
- బాధితులను స్వదేశానికి రప్పించాలని అధికారులకు ఆదేశం
- బ్యాంకాక్ ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులు
- సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచన

ఉద్యోగాల పేరుతో మోసపోయి మయన్మార్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ యువతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా

02



## 20 ఏళ్లు దాటితే కిడ్నీ పరీక్ష తప్పనిసరి..

### కేంద్రానికి పార్లమెంటరీ ప్యానెల్ సూచన

- దేశంలో కిడ్నీ వ్యాధుల కట్టడికి జాతీయ విధానం ఏర్పాటు చేయాలన్న ప్యానెల్
- ఏపీలోని ఉద్దానం సమస్యపై పార్లమెంటరీ సంఘం ప్రత్యేక ప్రస్తావన
- క్రియాటినిన్‌తో పాటు ఈజీఎఫ్ఆర్, యూరిన్ అల్బుమిన్ పరీక్షలు తప్పనిసరి

02

## హస్త కళాకారులకు అండగా ప్రభుత్వం..

### లాభం లేకుండా కలప సరఫరాకు పవన్ ఆదేశం

- హస్త కళాకారులకు నాణ్యమైన కలప సరఫరాపై పవన్ సమీక్ష
- కేవలం నిర్వహణ ఖర్చులకే కలప అందించాలని ఆదేశం
- రాష్ట్రంలోని ఆరు ప్రాంతాల్లో క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు
- దళారుల వ్యవస్థను నిర్మూలించి, కళాకారులకు అండగా నిలవడమే లక్ష్యం



రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళాకారులకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి అవసరమైన నాణ్యమైన కలపను ఎటువంటి లాభాపేక్ష లేకుండా, అసలు ధరకే అందించాలని ఉప ముఖ్యమంత్రి,

02

## పొగాకు రైతులకు ఊరట.. క్వింటాలుకు అదనంగా రూ.1000 సాయం

- పొగాకు రైతులకు ఏపీ ప్రభుత్వం అండ
- క్వింటాలు లో-గ్రేడ్ పొగాకుకు రూ.1000 అదనపు సాయం
- అధిక ఉత్పత్తి కారణంగా పడిపోయిన ధరలు
- వచ్చే ఏడాది నుంచి పొగాకు సాగుపై పరిమితులు
- కనీస ధరకు కొనని కంపెనీలపై కఠిన చర్యలు

02







## గౌతమ్ అదానీకి భారీ ఊరట.. అమెరికా కోర్టులో కేసు కొట్టివేత

- ఆయనపై నమోదైన క్రిమినల్ ఛార్జీలను కొట్టివేసిన న్యాయస్థానం
- తీర్పును గౌరవిస్తున్నానని, న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని చెప్పిన అదానీ
- భారత్‌లో సోలార్ కాంట్రాక్టులకు సంబంధించిన లంచం ఆరోపణలపై ఈ కేసు
- ప్రాసిక్యూటర్ల అభ్యర్థన మేరకు కేసును కొట్టివేసిన న్యూయార్క్ కోర్టు

02



### కొలంబియాలో భూకంప విలయం.. 132కి చేరిన మరణాలు

- కొలంబియాను వణికించిన భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.4గా నమోదైన తీవ్రత
- 132కి చేరిన మృతుల సంఖ్య..
- దేశంలో జాతీయ ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం

### జగన్ ఫ్లెక్సీలో దర్శనమిచ్చిన కేటీఆర్.. ఏలూరు నిరసన ర్యాలీలో ఆసక్తికర పరిణామం!

- డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ జీలుగుమిల్లిలో వైసీపీ ర్యాలీ
- మాజీ ఎమ్మెల్యే బాలరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



### చరిత్ర మన్మోహన్ సింగ్‌ను గౌరవంగా గుర్తుంచుకుంటుంది

- మన్మోహన్ పై రాజకీయ దుష్ప్రచారాలకు తెరపడిందన్న సోనియా
- విచారణ కోర్టు తీర్పును సుప్రీంకోర్టు తప్పుపట్టడాన్ని స్వాగతించిన సోనియా
- సీబీఐ, ఈడీ వంటి సంస్థలను రాజకీయాలకు వాడుకుంటున్నారని మండిపాటు



గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## తిరుమలలో భారీ రద్దీ.. శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతం కొనసాగుతున్న విపరీతమైన రద్దీ దృష్ట్యా, ఎలాంటి దర్శన టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం లభించడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు వెల్లడించారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం టీటీడీ యంత్రాంగం నిరంతరాయంగా పాలు, తాగునీరు మరియు అన్నప్రసాదాలను పంపిణీ చేస్తోంది. నిన్న (ఆగస్టు 10న) ఒక్కరోజే 81,064 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారిలో 33,136 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఇక భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 5.36 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ అధికంగా ఉన్నందున, దర్శన ప్రక్రియ సజావుగా సాగేందుకు భక్తులందరూ యంత్రాంగానికి సహకరించాలని, ఆలయ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు.

## మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతను ఆదుకుంటాం: మంత్రి లోకేశ్

**మొదటిపేజీ తరువాయి**

ఇచ్చారు. బ్యాంకాక్‌లో ఉద్యోగాలంటూ నమ్మించి కొందరిని మయన్మార్‌కు తరలించిన నేపథ్యంలో బాధితులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఏపీ భవన్ అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మిన పలువురు నిరుద్యోగ యువకులు మయన్మార్‌లో చిక్కుకుపోయారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి లోకేశ్, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ యువతకు కీలక సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్లు పన్నే ఉచ్చులో పడొద్దని, ఉద్యోగాల విషయంలో పూర్తిస్థాయిలో ఆరా తీయకుండా ఎవరినీ నమ్మవద్దని హితవు పలికారు. ఇలాంటి మోసాలపై యువత చైతన్యవంతులై అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పొగాకు రైతులకు ఊరట.. క్వింటాలుకు అదనంగా రూ.1000 సాయం

**మొదటిపేజీ తరువాయి**

అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల తగ్గుదల నేపథ్యంలో నష్టపోతున్న పొగాకు రైతులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆఫ్-స్టైల్, లో-గ్రేడ్ రకం పొగాకుకు క్వింటాలుకు అదనంగా రూ.1,000 (కిలోకు రూ.10) చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. వ్యాపారులు పొగాకును కొనుగోలు చేసిన తొమ్మిది రోజుల్లోగా ఈ అదనపు మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గుంటూరులో సోమవారం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామితో కలిసి పొగాకు బోర్డు అధికారులు, వ్యాపారులు, రైతులతో అచ్చెన్నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు బోర్డు 145 మిలియన్ కిలోల ఉత్పత్తికి అనుమతి ఇవ్వగా, రైతులు అంచనాలకు మించి సుమారు 245 మిలియన్ కిలోల మేర పంటను పండించారని తెలిపారు. ఈ అధిక ఉత్పత్తి కారణంగానే మార్కెట్‌లో ధరలు తగ్గుముఖం పట్టాయని వివరించారు. కిలోకు రూ.15 చొప్పున అదనపు సాయం అందించాలని కేంద్రాన్ని కోరినప్పటికీ, కేవలం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ప్రత్యేకంగా వెసులుబాటు కల్పించడం నిబంధనల దృష్ట్యా సాధ్యం కాదని కేంద్రం నిరాకరించిందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన కనీస ధరలకే పొగాకును కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఫైన్ గ్రేడ్‌కు కిలో రూ.230, మీడియం గ్రేడ్‌కు రూ.190, ఆఫ్-స్టైల్‌కు రూ.130, లో-గ్రేడ్‌కు రూ.110గా కనీస ధరలను ఖరారు చేశారు. ఈ ధరల కంటే తక్కువకు కొనుగోలు చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి సంక్షోభాలు తలెత్తకుండా ఉండేందుకు వచ్చే ఏడాది పొగాకు సాగును 80 మిలియన్ కిలోలకు పరిమితం చేయనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనతో పోలిస్తే తమ ప్రభుత్వమే రైతులకు అండగా నిలుస్తోందని, విపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తి నిరాధారమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## 20 ఏళ్లు దాటితే కిడ్నీ పరీక్ష తప్పనిసరి..

**చేయాలని సూచన**

దేశంలో వేగంగా విస్తరిస్తున్న క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) ముప్పును ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలని ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ పార్లమెంటరీ స్థాయీ సంఘం గట్టిగా సిఫారసు చేసింది. 20 ఏళ్ల వయసు దాటిన ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకోసారి తప్పనిసరిగా మూత్రపిండాల పనితీరు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. యువతలో కూడా కిడ్నీ సమస్యలు పెరుగుతుండటంపై కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వ్యాధి ముదిరి చివరి దశకు చేరుకునే వరకు చాలామందికి తమ కిడ్నీలు దెబ్బతిన్నాయనే విషయమే తెలియడం లేదని పేర్కొంది. మధుమేహం, అధిక రక్తపోటు ఈ వ్యాధికి ప్రధాన కారణాలుగా ఉన్నప్పటికీ, వ్యవసాయ కూలీలు, కఠిన వాతావరణంలో పనిచేసే వారిలోనూ ఇది ఎక్కువగా కనిపిస్తోందని తెలిపింది. తీవ్రమైన ఎండలు, డీహైడ్రేషన్, పురుగుమందుల వాడకం, కలుషిత నీటిలోని భార లోహాల ప్రభావంపై లోతైన శాస్త్రీయ పరిశోధనలు జరగాలని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా 'ఉద్దానం' ప్రాంతంలో ప్రబలుతున్న కిడ్నీ వ్యాధుల గురించి కమిటీ ప్రత్యేకంగా ప్రస్తావించింది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయని, పేదలకు ఉచితంగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేసింది.

**ప్యానెల్ కీలక సిఫారసులు**

ప్రస్తుతం చేస్తున్న సీరం క్రియాటినిన్ పరీక్ష మాత్రమే సరిపోదని ప్యానెల్ స్పష్టం చేసింది. కిడ్నీలు 50 శాతం దెబ్బతినే వరకు ఈ పరీక్షలో ఫలితం సాధారణంగానే కనిపిస్తుందని వివరించింది. అందువల్ల, క్రియాటినిన్‌తో పాటు తప్పనిసరిగా వ+ఖీ=, యూరిన్ అల్బుమిన్, ప్రొటీన్ పరీక్షలు చేయాలని సూచించింది. ల్యాబ్‌లు ఎలాంటి అదనపు రుసుము లేకుండానే క్రియాటినిన్ రిపోర్టులోనే ఈజీఎఫ్ఆర్ విలువను చేర్చేలా నిబంధనలు తేవాలని కోరింది. సీకేడీ రోగులకు ప్రత్యేక ఆరోగ్య బీమా, ఆర్థిక చేయూత అందించాలని, తక్కువ ధరలకే రెనాల్ కేర్ సేవలు అందుబాటులోకి తేవాలని కమిటీ సిఫారసు చేసింది. మారుమూల ప్రాంతాల్లోనూ దయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. కిడ్నీ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలని, పాఠశాల పాఠ్యాంశాల్లో కూడా సంబంధిత అంశాలను చేర్చాలని సూచించింది.

## హస్త కళాకారులకు అండగా ప్రభుత్వం..
## లాభం లేకుండా కలప సరఫరాకు పవన్ ఆదేశం

**మొదటిపేజీ తరువాయి**

అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 'క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల' ఏర్పాటుపై సోమవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. కలప సేకరణ, రవాణా, నిల్వకు అయ్యే వాస్తవ వ్యయాన్ని మాత్రమే వసూలు చేస్తూ చేతివృత్తుల వారికి ముడిసరుకును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ముడిసరుకు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కళాకారులకు ఈ వుడ్ బ్యాంకులు ఒక భరోసాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రక్రియలో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా కళాకారుల ఉత్పత్తి వ్యయం తగ్గి, వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కొండపల్లి, ఏటికొప్పాక, సెట్టిగుంట, మాధవమాల, ఉదయగిరి, బొబ్బిలి వంటి ఆరు ప్రధాన కేంద్రాల్లో ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ఏర్పాటు చేయనున్నారు. కొండపల్లి బొమ్మలకు అవసరమైన తెల్లపొనికి, ఏటికొప్పాక హస్తకళలకు వినియోగించే అంకుడు, బొబ్బిలి వీణల తయారీకి వాడే పనస, రోజ్‌వుడ్ వంటి కలపను ఈ బ్యాంకుల ద్వారా సరఫరా చేస్తారు. అలాగే, రాజమండ్రి సెంట్రల్ వుడ్ బ్యాంకులో వెదురు, టేకు వంటివి అందుబాటులో ఉంటాయి. అరుదైన కలప జాతుల లభ్యతను మ్యాపింగ్ చేసి, వాటిని అటవీ నర్సరీలలో సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని పవన్ అధికారులను ఆదేశించారు.

## గౌతమ్ అదానీకి భారీ ఊరట.. అమెరికా కోర్టులో కేసు కొట్టివేత

**మొదటిపేజీ తరువాయి**

ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీకి అమెరికాలో భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన క్రిమినల్ ఛార్జీలను యూఎస్ కోర్టు కొట్టివేసింది. ఈ తీర్పును గౌరవిస్తున్నానని, సత్యం, న్యాయంపై తనకున్న నమ్మకం చెక్కుచెదరలేదని అదానీ పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన స్పందించారు. న్యాయ ప్రక్రియను తాను ఎంతో గౌరవిస్తున్నానని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో తమ గ్రూప్‌పైనా, న్యాయవ్యవస్థపైనా, భారత దేశ న్యాయ సామర్థ్యంపైనా నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. దేశ నిర్మాణానికి, విలువలను సృష్టించేందుకు తమ నిబద్ధత కొనసాగుతుందని అన్నారు. భారత్‌లో సోలార్ పవర్ కాంట్రాక్టులకు సంబంధించిన లంచం ఆరోపణలు, అమెరికన్ ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారన్న అభియోగాలపై గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై ఈ కేసు నమోదైంది. అయితే, ఈ కేసు విచారణను నిలిపివేయాలని కోరుతూ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు కోర్టును అభ్యర్థించారు. ఈ కేసు అధిక భాగం భారత్‌తో ముడిపడి ఉందని, దీని విచారణ కొనసాగించడం వల్ల న్యాయ ప్రయోజనాలు నెరవేరవని వారు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యూయార్క్‌లోని ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ జడ్జి నికోలస్ గారౌఫిస్ నిన్న కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అసెంబ్లీకి హాజరు...వైసీపీ స్టాండ్ అదేనట !




ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 17 నుంచి మొదలవుతున్నాయి. దీని మీద రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. 17వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు అసెంబ్లీ భవనంలోని అసెంబ్లీ హాలులో శాసన సభ సమావేశాలు ప్రారంభం అవుతాయి. అదే రోజున ఉదయం పది గంటలకు రాష్ట్ర శాసన మండలి సమావేశాలు కౌన్సిల్ హాలులో ప్రారంభం అవుతాయని గవర్నర్ నోటిఫికేషన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు . నాలుగు రోజుల పాటు అసెంబ్లీ అలాగే కౌన్సిల్ కూడా జరుగుతుంది. అయితే అందరి చూపూ వైసీపీ మీదనే ఉంది. వైసీపీ ఈసారి అయినా అసెంబ్లీకి వస్తుందా అన్నదే అంతా చర్చిస్తున్నారు. కానీ వైసీపీ తన స్టాండ్ ని మార్చుకోలేదని చెబుతున్నారు. వైసీపీ అసెంబ్లీకి ఈ వర్షాకాల సమావేశాలకూ హాజరు కావడం అన్నది జరిగేది కాదని అంటున్నారు. దానికి కారణం ఆ పార్టీ ప్రధాన ప్రతిపక్షం హోదా మీద గట్టిగా పట్టుబట్టి ఉండడమే అని అంటున్నారు.

ఏపీ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదాకు ఒకే ఒక ప్రతిపక్షం ఉంది కాబట్టి వైసీపీకే ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ కోర్టుకు వెళ్ళింది. దాంతో ఈ అంశం హైకోర్టులో విచారణ దశలోనే ఉంది అని గుర్తు చేస్తున్నారు. మరో వైపు రూల్స్ ప్రకారం చూస్తే వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కదని అధికార పక్షం అంటోంది. మొత్తం సీట్లలో 10 శాతం అయినా తెచ్చుకున్న పార్టీకే విపక్ష హోదా ఇస్తారు అని స్పష్టం చేస్తున్నారు. దాంతో వైసీపీ చెబుతున్నట్లుగా ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వారికి ప్రధాన ప్రతిపక్ష హోదా కట్టబెట్టరు అని అంటున్నారు. దాంతోనే పీట ముడి పడుతోంది. 164 సీట్లతో పూర్తి అధికారంతో అసెంబ్లీ నిండా పరచుకున్న కూటమి ప్రభుత్వం అయితే వైసీపీ డిమాండ్ ని ఏ మాత్రం పట్టించుకునే అవకాశమే లేదని అంటున్నారు.

దూరంగానే ఉంటూనే : ఈ నేపథ్యంలో ఎప్పటి మాదిరిగానే వైసీపీ అసెంబ్లీకి దూరంగానే ఉంటూ మండలిలో తన బలాన్ని గొంతుకను గట్టిగా చాటుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. మండలిలో వైసీపీకి 30 ప్లస్ సభ్యులు ఉన్నారు. దాంతో మండలిలోనే కూటమిని ఎదుర్కోవాలని వైసీపీ డిసైడ్ అయినట్లుగా చెబుతున్నారు. మండలిలో ప్రధాన ప్రతిపక్ష హోదా వైసీపీకి ఉంది. ఆ హోదాలో సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఉన్నారు. ఆయనతో పాటు ధాటీగా మాట్లాడే ఎమ్మెల్సీలు అనేక మంది ఉన్నారు. దాంతో ప్రజా సమస్యల మీద వారి ద్వారానే వైసీపీ గొంతు వినిపించాలని ఆ పార్టీ అధినాయకత్వం నిర్ణయించినట్లుగా చెబుతున్నారు.

మెగా డీఎస్సీ మీద ఇప్పటికే బయట ఆందోళనలు చేస్తోంది. ఇపుడు ఇదే అంశం మీద మండలిలో వైసీపీ నుంచి ఎమ్మెల్సీలు గట్టిగా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ఎప్పటి మాదిరిగానే వైసీపీ అసెంబ్లీకి దూరం అంటోంది అని భోగట్టా. దాంతో కౌన్సిల్ లో జరిగే సమావేశాలు చర్చలతో రాజకీయం కూటమి వర్సెస్ వైసీపీగా హీటెక్కే చాన్స్ ఉంది అని అంటున్నారు. చూడాలి మరి నాలుగు రోజుల పాటు జరిగే వర్షాకాల సమావేశాలలో కూటమిని మండలిలో వైసీపీ ఏ విధంగా కట్టడి చేయనుందో. దానికి ధీటైన ప్లాన్ తో కూటమి ఏ విధంగా వైసీపీని కార్నర్ చేయనుందో.

## రేవంత్--గీత ప్రేమ బంధం.. 34 ఏళ్ల తర్వాత సాగర్‌లో మళ్లీ అదే సీన్ రీక్రియేట్




రాజకీయ నాయకులంటేనే నిత్యం హడావుడి, సభలు, సమావేశాలు, ప్రజా సమస్యలతో క్షణం తీరిక లేని జీవితం. అయితే ఆ పవర్ పాలిటిక్స్, బాధ్యతల హోరులోనూ కొందరి వ్యక్తిగత జీవితాలు కొన్ని అరుదైన, సున్నితమైన జ్ఞాపకాలతో అందరి హృదయాలను హత్తుకుంటాయి. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సతీమణి గీత దంపతులు పంచుకున్న ఓ మధురమైన అనుభవం ఇప్పుడు నెట్టింట అందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. సాగర్ తీరాన చిగురించిన పరిచయం..

ప్రతి ప్రేమ కథ వెనుక ఓ ప్రత్యేకమైన ప్రదేశం, ఓ మధురమైన క్షణం ఉంటుంది. రేవంత్--గీత దంపతుల జీవితంలో ఆ ప్రత్యేకమైన ప్రదేశం నాగార్జునసాగర్. దాదాపు 34 సంవత్సరాల క్రితం.. ఎటువంటి హోదాలు, రాజకీయ బాధ్యతలు లేని సాధారణ యువతీ-యువకులుగా వారు అక్కడ కలుసుకున్నారు. అనుకోకుండా సాగర్ డ్యామ్ వద్ద మొదలైన ఆ పరిచయం క్రమంగా ఇద్దరి మనసులను దగ్గర చేసింది. ఆ పరిచయం కాస్తా గాఢమైన ప్రేమగా మారింది. పెద్దల అంగీకారంతో ఒక్కటైన ఈ జంట.. ఆ తర్వాత జీవితాంతం ఒకరికొకరు నీడలా తోడుగా నిలిచారు. రేవంత్ రెడ్డి కష్టసుఖాల్లో ఆయన ప్రతి అడుగులో గీత ఎప్పుడూ వెన్నంటి ఉంటూ కొండంత ధైర్యాన్నిచ్చారు.

మారింది.. గమ్యాలు మారాయి.. మూడున్నర దశాబ్దాల ఈ సుదీర్ఘ ప్రయాణంలో రేవంత్ రెడ్డి జీవితంలో ఊహించని ఎన్నో మార్పులు వచ్చాయి. సాధారణ కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదిగి.. విద్యార్థి నాయకుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, పీసీసీ చీఫ్‌గా ఎన్నో పోరాటాలు చేసి చివరకు నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. నిత్యం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరితపించే బాధ్యతాయుతమైన నాయకుడిగా ఆయన ప్రయాణం సాగుతోంది. అయితే ఇన్ని విజయాలు, అధికార హోదాలు దక్కినా.. తమ జీవితానికి పునాది పడిన ఆ తొలి జ్ఞాపకాన్ని ఆ మట్టి వాసనలను ఆయన ఎప్పుడూ మరవలేదు. తాజాగా అధికారిక 'వరుణ యాగం' కార్యక్రమం నిమిత్తం నాగార్జునసాగర్‌కు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. తన సతీమణి గీతతో కలిసి కొద్దిసేపు ప్రశాంతంగా గడిపారు. ఈ సందర్భంగా 34 ఏళ్ల క్రితం తాము అదే సాగర్ వద్ద దిగిన పాత ఫొటోను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో నూతన ఉత్సాహంతో ఎన్నో కలలతో ఉన్న క్షణాలను మరోసారి నెమరువేసుకుంటూ.. అచ్చం అదే భంగిమలో మరోసారి ఫొటో దిగి 'సీన్ రీక్రియేట్' చేశారు. ఆ పాత ఫొటోను, ఈ కొత్త ఫొటోను పక్కపక్కన పెట్టి చూస్తే కళ్లు చెమర్చక మానవు. ఒక ఫొటోలో యవ్వనపు తొలి ఆశలు కనిపిస్తే మరో ఫొటోలో జీవితానుభవాల పరిపక్వత, ఒకరిపై ఒకరికి ఉన్న అచంచలమైన ప్రేమ స్పష్టంగా కనిపిస్తాయి. ఒకరు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే మరొకరు ఆయనకు దశాబ్దాలుగా వెన్నంటి నిలిచిన జీవిత భాగస్వామిగా అదే ప్రదేశంలో నిలబడి ఫొటో దిగడం నిజంగా ఓ అద్భుతమైన భావోద్వేగం. కాలం ఎంత మారినా.. నిజమైన జ్ఞాపకాలు శాశ్వతం ఈ అరుదైన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రాజకీయాల కఠిన వాస్తవాలు, ఉరుకులు పరుగుల జీవితాల మధ్య ఇలాంటి మానవీయ కోణాలు ప్రజలకు ఎంతో ఊరటనిస్తాయి..ఆలోచింపజేస్తాయి. కాలం ఎంత వేగంగా పరిగెట్టినా పదవులు మారినా.. మనసులోతుల్లో నాటుకుపోయిన నిజమైన జ్ఞాపకాలు, స్వచ్ఛమైన ప్రేమ ఎప్పటికీ అలాగే ఉంటాయని రేవంత్-గీత నిరూపించారు. సాగర్ నీటిలో కదిలే అలల మాదిరిగానే వారి ప్రేమ ప్రయాణం కూడా నిరంతరం సాగుతూనే ఉందని ఈ ఘటన చాటిచెప్పింది.

## రాజమండ్రి గామన్ బ్రిడ్జి వద్ద యువతి మృతి, యువకుడి పరిస్థితి విషమం

- **మృతురాలు శాంతినగర్‌కు, యువకుడు కోటిలింగాలపేటకు చెందిన వారిగా గుర్తింపు**
- **ప్రైవేట్ ఆసుపత్రికి యువకుడి తరలింపు**
- **పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి యువతి మృతదేహం తరలింపు**
- **హత్య, ఆత్మహత్య రెండు కోణాల్లో పోలీసుల దర్యాప్తు ప్రారంభం**

రాజమండ్రి శివారు ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. కాతేరు పరిధిలోని గామన్ బ్రిడ్జి సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఓ యువతి మృతదేహంతో పాటు, ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఓ యువకుడిని స్థానికులు గుర్తించారు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న యువకుడిని హుటాహుటిన నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు జరిపిన ప్రాథమిక విచారణలో యువకుడిని కోటిలింగాలపేటకు చెందిన అభిలాష్‌గా, యువతిని శాంతినగర్‌కు చెందిన నివాసిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన హత్య లేక ఆత్మహత్యాయత్నమా అనే అనుమానాలతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఇప్పటికే ఇరు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల సమగ్ర దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సహా 13 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు

- **ఆత్మకూరులో వైసీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**
- **అనుమతి లేదంటూ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు**
- **వైసీపీ శ్రేణులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం**



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత మేకపాటి విక్రమ్‌రెడ్డితో పాటు మరో 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలనే డిమాండ్‌తో గత నాలుగు రోజులుగా ఆత్మకూరులో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వైసీపీ శ్రేణులు... మున్సిపల్ బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించాయి. అయితే, ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి లేదంటూ జేఆర్‌పేట వద్ద పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం జరిగి, ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించినందుకు గాను మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలపై పోలీసులు చట్టపరంగా కేసులు నమోదు చేశారు.

## రైలుకు, ప్లాట్‌ఫామ్‌కు మధ్యలో పిల్లలు.. ప్రాణాలకు తెగించిన అమ్మ.. ఒళ్లు గగుర్పొడిచే వీడియో!

- **వేగంగా వస్తున్న రైలు నుంచి పిల్లలను తన శరీరాన్నే అడ్డుపెట్టి కాపాడిన తల్లి**
- **ప్లాట్‌ఫామ్, రైలు మధ్య ఇరుకు సందులో చోటుచేసుకున్న భయానక ఘటన**
- **తల్లి ధైర్యాన్ని కొనియాడుతూ కొందరు.. నిర్లక్ష్యమంటూ మరికొందరు విమర్శ**
- **సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో**



రైల్వే ప్లాట్‌ఫామ్‌పై కళ్లు బైర్లు కమ్మే భయానక దృశ్యం ఒకటి కెమెరాకు చిక్కింది. వేగంగా దూసుకొస్తున్న రైలు నుంచి తన పిల్లలను కాపాడుకునేందుకు ఓ తల్లి తన శరీరాన్నే అడ్డుపెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ప్లాట్‌ఫామ్‌కు, రైలు పట్టాలకు మధ్య ఉన్న ఇరుకైన సందులో ఇద్దరు పిల్లలు గోడకు అతుక్కుని ఉండగా, వారిపై వంగి ఆ తల్లి రైలు నుంచి కాపాడుతున్నట్టు కనిపిస్తుంది. రైలు అతి సమీపం నుంచి వేగంగా వెళ్తున్నప్పుడు, ప్లాట్‌ఫామ్‌పై ఉన్న ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. రైలు వెళ్లేంత వరకు ఆ తల్లి, పిల్లలు గోడకే అతుక్కుని ఉండిపోయారు. రైలు వెళ్లిపోయిన తర్వాత వారు సురక్షితంగా పైకి లేవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ వీడియోను 'భారత్ మాతా కే సేవక్' అనే 'ఎక్స్' ఖాతాలో షేర్ చేయగా, ఇది నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. చాలామంది పిల్లలను కాపాడుకోవడానికి ఆ తల్లి చూపిన ధైర్యాన్ని ప్రశంసిస్తున్నారు. "ఇది అమ్మ ప్రేమ, ఆ సమయంలో ఆలోచించేంత సమయం ఉండదు, ఆమె నిజమైన హీరో" అంటూ కామెంట్లు పెడుతున్నారు. అయితే, మరికొందరు ఆ తల్లి నిర్లక్ష్యాన్ని తప్పుబడుతున్నారు. "అసలు అంత ప్రమాదకరమైన ప్రదేశానికి పిల్లలను ఎందుకు తీసుకెళ్లింది? ఇది ధైర్యం కాదు, బాధ్యతారాహిత్యం" అంటూ విమర్శిస్తున్నారు. అసలు ఆ కుటుంబం ఆ ప్రదేశానికి ఎలా చేరుకుంది అనే దానిపై మాత్రం స్పష్టత లేదు.

## బంగారం త్వరలో రూ.1.93 లక్షలకు!

- **మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నివేదికలో వెల్లడి**
- **యుద్ధాల కన్నా ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లే ధరలను ప్రభావితం చేస్తున్నాయని విశ్లేషణ**
- **అంతర్జాతీయంగా ఔన్సు పసిడి 5,500 డాలర్లకు చేరొచ్చని అంచనా**



బంగారం ధర రానున్న రోజుల్లో భారీగా పెరగనుంది. 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1.93 లక్షల స్థాయికి చేరొచ్చని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంవోఎఫ్ఎస్ఎల్) అంచనా వేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరల సరళిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని, భవిష్యత్తులో ధరలు కొత్త గరిష్ఠాలను తాకవచ్చని తన తాజా నివేదికలో వెల్లడించింది. ఇటీవలి కాలంలో పసిడి ధరల పెరుగుదలకు కేవలం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మాత్రమే కారణం కాదని, ద్రవ్యోల్బణం, సెంట్రల్ బ్యాంకుల ద్రవ్య విధానాలే కీలక పాత్ర పోషిస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది. యుద్ధాలు, అంతర్జాతీయ వివాదాల కంటే కూడా.. అవి వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణంపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయనే అంశానికే ఇన్వెస్టర్లు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని విశ్లేషించింది. భవిష్యత్తులో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై ఇచ్చే సంకేతాలు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారం కొనుగోళ్లు, గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి వచ్చే పెట్టుబడులు ధరలను నిర్దేశిస్తాయని పేర్కొంది. "స్వల్పకాలంలో ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు కనిపించినా, దీర్ఘకాలంలో సంస్థాగత డిమాండ్ మార్కెట్‌కు బలమైన మద్దతు ఇస్తుంది" అని మోతీలాల్ ఓస్వాల్ కమోడిటీ విశ్లేషకులు మానవ్ మోదీ తెలిపారు. నివేదిక ప్రకారం, అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,800 డాలర్లకు, రానున్న 12-15 నెలల్లో 5,500 డాలర్లకు చేరవచ్చని అంచనా. ఇదే సమయంలో దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ధర మధ్యకాలంలో రూ.1.68 లక్షలకు, ఆ తర్వాత 12-15 నెలల వ్యవధిలో రూ.1.93 లక్షల గరిష్ఠ స్థాయికి చేరవచ్చని మోతీలాల్ ఓస్వాల్ అంచనా వేసింది. మధ్యలో స్వల్పంగా 6 నుంచి 8 శాతం ధర తగ్గినా, తిరిగి పుంజుకుని భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.

# ఓబులేసుపల్లె లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని దుర్గి మరియు ఓబులేసుపల్లె గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని,వ్యవసాయ అధికారులు అందించిన సూచనలు,సలహాలను ఆసక్తిగా స్వీకరించారు.ప్రస్తుత సీజన్‌లో పత్తి పంట ఎదుర్కొంటున్న సవాళ్లపై అధికారులు రైతులతో ముఖాముఖి చర్చించి,క్షేత్రస్థాయి సందేహాలను నివృత్తి చేశారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడుతున్న అనూహ్య వాతావరణ మార్పులు,అసమాన వర్షపాతం,ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గుల నేపథ్యంలో పత్తి పంటను కాపాడుకునేందుకు రైతులు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల గురించి అధికారులు వివరంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై.అమీర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు కే.రంగనాయక్,కే.కిషోర్ కుమార్,గ్రామ వ్యవసాయ సహాయకులు మల్లికార్జున,దిలీప్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించారు.

## గంజాయి, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన




**వేటపాలెం, ఆగస్టు 11 (క్రైమ్ కౌంటర్):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వారపు షెడ్యూల్‌లో భాగంగా వేటపాలెం మండలం దేశాయిపేట హైస్కూల్‌లో మంగళవారం వేటపాలెం ఎస్ఐ పి జనార్ధన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

అదేవిధంగా పిల్లలపై జరుగుతున్న నేరాలు, బాలల భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎస్ఐ జనార్ధన్ సూచించారు.

అనంతరం ప్రభుత్వం నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులతో కలిసి వేటపాలెం ఎస్ఐ భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది నీలి కస్తూరినాథ్ మృతి



**చీరాల, ఆగస్టు 11 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల హరిప్రసాద్ నగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది నీలి కస్తూరినాథ్ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సహచర న్యాయవాదులు, పరిచయస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. న్యాయవాదిగా చీరాల ప్రాంతంలో ఎంతోమందికి న్యాయ సేవలు అందించిన నీలి కస్తూరినాథ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన మృతి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, సహచర న్యాయవాదులకు తీరని లోటుగా మారిందని పలువురు పేర్కొన్నారు. నీలి కస్తూరినాథ్ మృతి వార్త తెలుసుకున్న పలువురు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# క్రీడాకారులను ప్రోత్సహించాలి

## రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం అధ్యక్షుడు డాక్టర్ ఉగిరాల మార్కండేయులు

**చీరాల,ఆగస్టు 11(క్రైమ్ కౌంటర్)** : విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం అధ్యక్షుడు డాక్టర్ ఉగ్గిరాల మార్కండేయులు అన్నారు. చీరాల ఎన్ఆర్ ఒ పీఎం హైస్కూల్ క్రీడా మైదానంలో బాపట్ల జిల్లా సబ్‌జూనియర్ ఫుట్‌బాల్ జట్టు క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న డాక్టర్ మార్కండేయులు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలతో పాటు జట్టు స్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన ఎంతోమంది క్రీడాకారులు సరైన ప్రోత్సాహం, అవసరమైన సౌకర్యాలు లేక వెనుకబడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించేందుకు రోటరీ క్లబ్ తరఫున తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. బాపట్ల జిల్లా సబ్‌జూనియర్ బాలుర ఫుట్‌బాల్ జట్టు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు ఎన్‌టీఆర్ జిల్లా మైలవరంలో జరగనున్న అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్--2026లో పాల్గొననుంది. ఈ నేపథ్యంలో జట్టు క్రీడాకారులకు డాక్టర్ మార్కండేయులు చేతుల మీదుగా క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మేరుగ ప్రభావతి, అసోసియేషన్ సభ్యులు బునిగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాపట్ల జిల్లా జట్టుకు ఎంపికైన 15 మంది




క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేసి, రాబోయే పోటీల్లో ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బాపట్ల జిల్లా జట్టు విజయాలు సాధించాలని క్రీడాకారులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఐ. బాబురావు,ఫాస్ట్ ప్రెసిడెంట్ కొత్త వాసు, ఫాస్ట్ ప్రెసిడెంట్ కారం చేటి శివరామకృష్ణ, రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం సెక్రటరీ పోలకం చంద్రశేఖర్, ట్రెజరర్ అందే మురళీకృష్ణ, ఓట్ల వెంకటేశ్వర్లు (రొటేరియన్) తదితరులు పాల్గొన్నారు .

# అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ ప్రారంభం



**చీరాల, ఆగస్టు 11 (క్రైమ్ కౌంటర్):** జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. వేటపాలెం మండలం కొత్తపేట జెడ్పీ హైస్కూల్‌లో వేటపాలెం మండల అంగన్వాడీ కార్యకర్తలకు, పేరాల ఏఆర్ఎం హైస్కూల్‌లో చీరాల రూరల్, అర్బన్ ప్రాంతాల అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల ఆర్డీవో నరసింహారావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0--6 సంవత్సరాల పిల్లల ఎదుగుదల, ఆరోగ్యం, పోషణ, సమగ్ర అభివృద్ధితో పాటు పాఠశాల సంసిద్ధతకు అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. చిన్నారుల మెదడు అభివృద్ధిలో తొలి సంవత్సరాలు అత్యంత కీలకమని, ఆ దశలోనే సుమారు 85 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. జాతీయ విద్యా విధానం--2020లో భాగంగా చిన్నారులకు సరైన సంరక్షణ, పోషణ, అభ్యసన వాతావరణం



కల్పించి, భవిష్యత్తులో అన్ని విషయాలను నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఆగస్టు 11, 12, 13 తేదీలతో పాటు 22, 23, 25 తేదీల్లో ఆరు రోజుల పాటు శిక్షణ కొనసాగనుంది. స్కూల్ ఎడ్యుకేషన్, ఐసీడీఎస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో సీడీపీవో టీ. ఝాన్సీ, వేటపాలెం ఎంఈవో--1 శ్రీనివాస్, చీరాల ఎంఈవో--1 రమాదేవి, ఎంఈవో--2 సుధారాణి, హెచ్ఎంలు, డీఆర్పీలు, సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలింతలు, శిశువుల సురక్షిత ప్రయాణానికి 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్'



**బాపట్ల, ఆగస్టు 11 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల ఏరియా వైద్యశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' (102) వాహనాలను చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వాహనాన్ని స్వయంగా నడిపి, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ.. ఆసుపత్రుల్లో ప్రసవం పొందిన బాలింతలు, పసిపాపలను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చడంలో 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు ఎంతో కీలకమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య రవాణా సేవలు అందించేందుకు నూతన వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.మాతా శిశు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఏరియా వైద్యశాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 20 సూత్రాల పథకాల అమలుపై సమీక్ష

**బాపట్ల, ఆగస్టు 11 (క్రైమ్ కౌంటర్):** పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, ఉపాధి, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 20 సూత్రాల పథకాలపై బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌తో కలిసి రాష్ట్ర 20 సూత్రాల పథకాల అమలు చైర్మన్ లంక దినకర్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమావేశంలో పాల్గొన్నారు.జిల్లాలో 20 సూత్రాల పథకాల అమలు తీరు, లక్ష్యాల సాధన, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై అధికారులు సమీక్షించారు. పేదలు, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య రవాణా సేవలు అందించేందుకుపథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఆర్డీవో ఏ. హరికుమార్, సీపీఓ ఏఎస్. రాజు, సీపీఎల్‌డీ ఎస్. ఆంజనేయులు, డీపీఓ ఎల్. ప్రభాకర్‌రావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈ అనంతరాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె. బెన్‌హర్,




డీఆర్డీఏ, డ్వామా, గృహ నిర్మాణ సంస్థ పీడీలు బి. సింగయ్య, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఏ పీఓ శ్రీనివాసరావు, జడ్పీ డిప్యూటీ సీఈవోలు ఓ. బాలమ్మ, శ్రీకృష్ణ, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో విస్తృత తనిఖీలు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు- డిఎస్పీ. ఎం. హనుమంతరావు.






క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ఇంచార్జ్. జి.ఎం.కె.గాంధీ)– పట్టణ టు టౌన్ పరిధిలోని స్థానిక ఇస్లాంపేటలో మంగళవారం పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు నరసరావుపేట డిఎస్పీ ఎం. హనుమంతరావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ నిర్బంధ తనిఖీల్లో పోలీసులు ఇస్లాంపేటలోని ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 68 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం,అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలపై నిఘా పెంచడంలో భాగంగానే ఈ కార్డాన్ సెర్చ్ నిర్వహించినట్లు డిఎస్పీ హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులకు మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలను,హెల్మెట్, సీట్ బెల్ట్ లను ఉపయోగించకుండ వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలను వివరించారు. ప్రజలు ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంత జీవితం గడపాలని ఎవరైనా అల్లర్లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమం లో రెండవ పట్టణ సిఐ సి హెచ్. ప్రభాకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐడి డీజీపీ రవిశంకర్ అయ్యనార్‌ను కలిసిన అగ్రిగోల్డ్ అసోసియేషన్ ప్రతినిధులు



(మంగళగిరి: )(క్రైమ్ కౌంటర్) (నాయక్ ) ఆల్ ఇండియా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిఐడి డీజీపీ రవిశంకర్ అయ్యనార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. నారాయణరావు ఆధ్వర్యంలో బుధవారం సిఐడి కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై డీజీపీకి వారు ఒక వినతిపత్రాన్ని (మెమోరండం) సమర్పించారు.

రాజధాని సిఆర్‌డిఏపరిధిలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను ఎకరాల చొప్పున కాకుండా, ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా గజాల లెక్కన విక్రయించాలని అసోసియేషన్ కోరింది. అలాగే పట్టణ ప్రాంతాల్లో ఉన్న అగ్రిగోల్డ్ భవనాలను స్క్వేర్ ఫీట్ల (చదరపు అడుగుల) ప్రాతిపదికన మార్కెట్ రేటుకు అమ్మాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల సంస్థ ఆస్తులకు గరిష్ట ధర లభించి, బాధితులకు ఎక్కువ లబ్ధి చేకూరుతుందని వివరించారు. మిగిలిన ఆస్తులను డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ నిర్ణయించిన రేటును ప్రామాణికంగా తీసుకుని, పారదర్శకంగా విక్రయించాలని కోరారు. అగ్రిగోల్డ్ సమస్యను తమ సొంత సమస్యగా భావించి, ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశమై చర్చిస్తున్న సబ్ కమిటీ మంత్రులకు, సిఐడి అధికారులకు ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అసోసియేషన్ విన్నపాలపై సిఐడి డీజీపీ రవిశంకర్ అయ్యనార్ సానుకూలంగా స్పందించారు. ప్రతినిధులు కోరిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు

# మృత్యు చక్రం సినిమా షూటింగ్ ఫస్ట్ షెడ్యూల్ పూర్తి.

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట.ప్రతినిధి– నకరికల్లు మరియు పరిసరాల ప్రాంతాల్లో నాలుగు రోజుల నుండి సినిమా షూటింగ్ జరుగుతున్న సందర్భంగా సినిమా చిత్రీకరణను తిలకించేందుకు భారీగా ప్రజలు తరలి వచ్చారు. అరుణ కిరణాలు క్రియేషన్స్ పతాకంపై మన ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్ ఆధ్వర్యంలో అరుణకుమారి నిర్మాతగా రంజిత్ కుమార్ దర్శకత్వంలో హీరో గోపాల్ ఆచార్య .లక్కీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తూ మృత్యుచక్రం సినిమాకి సంబంధించిన కొన్ని సన్నివేశాలను పల్నాడు జిల్లా నకరికల్లు పరిసరాల ప్రాంతాల్లో చిత్రీకరణ చేయటం జరిగిందని చైర్మన్ డాక్టర్ రాజేంద్ర జేన్ తెలిపారు. నాలుగు రోజుల నుండి జరిగిన షూటింగ్ లో పాల్గొన్న నటీనటులు టెక్నీషియన్లు ప్రతి ఒక్కరు గొప్పగా చేశారని సహకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రానున్న రోజుల్లో పల్నాడు ప్రాంతంలో మంచి మంచి లొకేషన్స్ ఉన్నాయని వీటికి సంబంధించి మేము మొదలుపెట్టబోయే ప్రతి ఒక్క సినిమా ఈ ప్రాంతంలోనే కొన్ని రోజులు చిత్రీకరణ చేస్తామని చైర్మన్ డాక్టర్ రాజేంద్ర తెలిపారు. డైరెక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ నాలుగు రోజుల షూటింగ్ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రజలందరూ ఎంతో సహకరించారని వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మన ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్ చైర్మన్ డాక్టర్ రాజేంద్ర జేన్,నిర్మాత అరుణ కుమారి,దర్శకులు



డాక్టర్ లయన్ రంజిత్ కుమార్,హీరో గోపాల్ ఆచార్య, హీరోయిన్ లక్కీ చౌదరి,ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు మాదల నాగూర్, గుంటూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పాదర్తి ప్రసాద్,నకరికల్లు మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల ఆవుల రాజు, జవ్వాజి వెంకటసుబ్బయ్య, యమర్తి రాము, షేక్ జమీల,మురళి జి హెచ్ ఆర్.సింగరేణిమనోహర్, రామకృష్ణ, హోండాఅలీ,సాయి, కృష్ణ ప్రసన్న, కళ్యాణి,ప్రమీల, శివ,భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ యాదవ్,వాసవి, సన, సాయి కుమార్. విలన్సు క్యారెక్టర్ ఆర్టిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లతో అసహాయులకు సీఎం ధీమా

ఆగష్టు 11, క్రైమ్ కౌంటర్ న్యూస్): సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేతివృత్తులపై ఆధారపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు కొండంత భరోసాగా నిలుస్తున్నాయని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. సోమవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడుతోందని తెలిపారు. పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు కొత్తగా చేయూత అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.25 లక్షల మంది కొత్త లబ్ధిదారులకు పెన్షన్ ప్రయోజనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఆదాయ వనరులు తగ్గిపోయిన వారికి, భర్తను కోల్పోయిన మహిళలకు, దివ్యాంగులకు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు పెన్షన్ పథకం సామాజిక భద్రతను కల్పిస్తోందన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ ఒక ముఖ్యమైన సామాజిక భద్రతా పథకమని చెప్పారు. "పెన్షన్ కేవలం ఆర్థిక సహాయం కాదు.. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అసహాయ వర్గాలకు ప్రభుత్వం అందించే భరోసా" అని యాదగిరి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు నెలనెలా అందే పెన్షన్ ఎంతో కీలకమని తెలిపారు. మందులు, నిత్యావసరాలు, కుటుంబ అవసరాలను తీర్చుకోవడంలో పెన్షన్‌తో కొంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ అందని వారు, కొత్తగా అర్హత పొందిన వారు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. పెన్షన్ ఇప్పిస్తామంటూ దళారులను ఆశ్రయించవద్దని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జోహార్ ని సత్కరించిన రవికుమార్



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : మంగళవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు క్రోసూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ చిలకా రవికుమార్. ఈ సందర్భంగా జవహర్ ను ఘనంగా సత్కరించారు. ఆయన కలవడం పట్ల చిలకా రవి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలక ఆదియ, పేరయ్య, నాగరాజు, ప్రభాకర్ రావు, రాంబాబు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులను వేగవంతం చేయండి -కలెక్టర్ కృతిక శుక్ల.



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ఇంచార్జ్. జి.ఎం.కె.గాంధీ.)–నేషనల్ హైవే – 167ఏ అయిన చిలకలూరిపేట––నెకరికల్లుజాతీయ రహదారి ప్రాజెక్టుకు సంబంధించి రెవెన్యూ అధికారులు మరియు మోర్త్ ప్రతినిధులతో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల చివరి నాటికి జాతీయ రహదారి పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ చెల్లింపులన్నింటినీ వేగవంతం చేయాలని మరియు అవసరమైన ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంజన సిన్హా, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎం.ఏ.ఎం. విద్యార్థులు ఎంపిక.




క్రైమ్ కౌంటర్. నరసరావుపేట. (ఇంచార్జ్ జి.ఎం.కె..గాంధీ.)–అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడల విభాగంలో భాగంగా అండర్––23 కబడ్డీ పోటీలను నరసరావుపేటలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన నరసరావుపేటకు చెందిన ఎం.ఏ.ఎం. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జి. రూప,బిందు,మౌనిక, అమూల్య రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19న తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు శరత్‌చందు,సన్నీ డేనియల్‌ను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రామారావు మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ విద్యార్థులను అభినందించి, క్రీడల్లో మరింతగా రాణించాలని సూచించారు.

# పెద్ద గాని సోమన్నను పరామర్శించిన దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు దావేర అనిల్ కుమార్

ఆగష్టు 11, క్రైమ్ కౌంటర్ న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తొర్రూర్ మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ పెద్దగాని కళావతి సోమయ్య వారి తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న సందర్భంగా. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావేర అనిల్ కుమార్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా,సోమయ్య మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 241 ప్రకాశం, బుధవారం 12- 08 - 2026 పేజీలు : 4 వెల. 2






## క్రైం కౌంటర్

### కుటుంబ సభ్యులందరికీ నమస్కారం..

ఈ నెల ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పల్నాడు జిల్లా సత్తెనపల్లి లోని " క్రైం కౌంటర్ పత్రిక " ఉమ్మడి రాష్ట్రాల కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరుగుతాయని చెప్పుటకు సంతోషిస్తున్నాం. మన పత్రిక ఎడిటర్ వర ప్రసాద్ గారు నిర్వహించే కార్యక్రమానికి ప్రతీ కుటుంబ సభ్యులు, అభిమానులు తప్పక హాజరై పత్రికా ప్రతిష్టను పెంచాలని కోరుచున్నాము..

నోట్ :- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి యంగ్ డిఎస్పీ తో పాటు పలువురు అతిథులు పాల్గొననున్నారు

మీ..

ఎడిటర్

## రైతులకు సేంద్రియ వ్యవసాయం, నూతన సాగు విధానాలపై ఎక్స్‌పోజర్ విజిట్



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగబ్రహ్మం కందుకూరు రూరల్,** వింజమూరు,:ఆత్మ (సౌజన్యంతో వింజమూరు సబ్‌డివిజన్ పరిధిలోని వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాలకు చెందిన సుమారు 40 మంది రైతులకు అంతర్‌జిల్లా ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు వింజమూరు సబ్‌డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ముత్యాలశేషగిరి, ఏడిఏ అబ్దుల్ రహీంవ్యవసాయ అధికారులు రైతులు హాజరయ్యారు.ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా రైతులు కందుకూరులోని విక్కిరాల పేట ప్రాంతంలో ఉన్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను మంగళవారం సందర్శించారు. అక్కడ సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, వివిధ పంటల సాగు విధానాలు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందారు.

అనంతరం కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న పుట్టగొడుగుల పెంపకం, నూతన పంట రకాలు మరియు ఇతర ఆధునిక వ్యవసాయ సాంకేతిక విధానాలను పరిశీలించారు. రైతులకు సంబంధిత అంశాలపై శిక్షణ అందించారు.ఈ పర్యటన ద్వారా రైతులు సేంద్రియ వ్యవసాయం, పుట్టగొడుగుల పెంపకం, నూతన వంగడాలు మరియు ఆధునిక సాగు పద్ధతులపై ప్రాయోగిక అవగాహన పొందారని అధికారులు తెలిపారు. రైతులు తమ గ్రామాల్లో ఈ సాంకేతికతలను అనుసరించి, వ్యవసాయంలో అధిక దిగుబడులు అదనపు ఆదాయం పొందేందుకు ఈ ఎక్స్‌పోజర్ విజిట్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఆత్మ ( సౌజన్యంతో ఈ అంతర్‌జిల్లా ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## పాఠశాలలో లైట్లు, కుళాయిలు ధ్వంసం




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**, మున్సిపాలిటీ పరిధిలోని కేసరిగుంట కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కుళాయిలు, లైట్లు, తదితర వాటిని ధ్వంసంచేస్తున్నారని ఉపాధ్యాయులుపేర్కొన్నారు. తల్లిదండ్రులు కమిటీ సమావేశంలో పలుసార్లు సమస్యను గురించి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు చర్చించుకున్నారు. విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు దృష్టికి సమస్యను ఉపాధ్యాయులు తీసుకెళ్లారు. లైట్లు, కుళాయిలను ఏర్పాటు చేయాలంటే వేలాది రూపాయల ఖర్చు అవుతున్నాయని ఉపాధ్యాయులువాపోతున్నారు.

# మా స్మశానంలో ఆక్రమణలు తొలగించాలని ఎస్సీ కమిషన్ చైర్మన కు రిపోర్టు చేసిన ఎస్సీ కాలనీ పెద్దలు.



క్రోసూరు... మా ఎస్సీల స్మశానములో ఆక్రమణలు తొలగించాలని విజయవాడ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసిన క్రోసూరు ఎస్సీ కాలనీకి చెందిన పెద్దలు చిలక ఆదియ్య. చిలక పేరయ్య. చిలక రవికుమార్. చిలక రాంబాబు. చిలక ప్రభాకరరావు. గార్లపాటి దాసు. చిలక నాగేశ్వరరావు. మేము గత నెల శ్రీశీ ఎస్సీ కమిషన్ కార్యాలయంలో రిపోర్టు చేయగా వారి సూచనల మేరకు క్రోసూరు తాసిల్దార్ . సబ్ ఇన్స్పెక్టర్ . పంచాయతీ సెక్రెటరీ ముగ్గురు కలిసి చర్చించుకుని ఎస్సీల స్మశానంలో ఎలాంటి కట్టడాలను మరియు ఇల్లు రిపేర్లు చేయవద్దని పంచాయతీ వారిచే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినారు. అయినను అధికారుల చేసిన హెచ్చరికలను పట్టించుకోకుండా మేస్త్రి వెంకాయమ్మ. షేక్ బాషా. ఇళ్ల నిర్మాణం చేస్తున్నారు. షేక్ కాసిబుడే భార్య కాసింబి రాత్రికి రాత్రే మా స్మశానంలో బోరు వేయించినది. మా స్మశానం ఆక్రమించటమే కాకుండా మాలోని కొందరు పై గతంలో అక్రమ కేసు పెట్టి సత్తెనపల్లి సబ్ జైలుకు పంపించినారు. మా స్మశానం స్థలమును ఆక్రమించటమే కాకుండా తప్పుడు కేసు పెట్టి మాలో కొందరిని సభ్యులు పంపించిన ఆక్రమణదారులు అందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ కు తెలియజేసినారు

## స్మశాన వాటిక ప్రారంభము! ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ముత్యాలకుంట పార్కువద్దహిందూస్మశాన వాటికలో.పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్యుడు, విపిజి జ్యువెలర్స్ అధినేత వేముల సుకుమార్ గుప్తా సొంత నిధులతో, అంత్యక్రియలు నిర్వహించే భవనాన్ని కొత్తగా నిర్మించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. అందరికీ ఉపయోగపడేలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుకుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ కే.అనూష, ఆర్యవైశ్య నాయకులు చీదెళ్ల వేణుగోపాల్, గుర్రం అల్లూరయ్య, మురారిశెట్టి సుధీర్, చీదెళ్ల పిచ్చయ్య, గుర్రం చిన్న అల్లూరయ్య, పెట్లూరి సుబ్బారావు, వలేటి వెంకటేశ్వర్లు, యోగేశ్వరరావు, భవనాసి వెంకటేశ్వర్లు, మచ్చా మనోహర్, గుమ్మా శివ, రాధాకృష్ణ, నందనవనం రాము, రెబ్బవరపు మాల్యాద్రి, చనమాల శ్రీధర్, సవిడి బోయిన వెంకటకృష్ణ, చల్లా మహేంద్ర, షేక్ ఫిరోజ్, నూకల సుబ్బారావు, పీలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ఆర్ అర్జీలను పరిష్కరించాలి! కలెక్టర్ రాజాబాబు



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు**ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్.ఓ.ఆర్, అసైన్మెంట్స్, రీ సర్వే, పట్టాదారు పాస్ పుసకాల పంపిణీ, పి జి ఆర్ ఎస్, భూముల మెడిటేషన్ 22ఖ సమస్యలు పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఒంగోలు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ పి.రాజా బాబుపాల్గొన్నారు.


అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. గ్రీవెన్స్ అర్జీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కలెక్టరేట్ నుంచి సంబంధిత ఆర్డీవోలు / సబ్ కలెక్టర్ కార్యాలయానికి అర్జీలను పంపించాలని ఆదేశించారు. భూములు రి- సర్వే ప్రక్రియను ఎన్ని మండలాలు పూర్తి చేశారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన మండలాల్లో రీ- సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పురోగతి పెరిగేలా చర్యలు తీసుకోవాలనీ ఆయన స్పష్టం చేశారు. పి.జి.ఆర్.యస్.కి సంబంది0చి వచ్చిన ఆర్జీలను పరిశీలించి రెవిన్యూ, భూ సమస్యలు, ఫ్యామిలీ సంబందిత సమస్యలు లాంటివి విడి విడిగా చేసి వాటిని క్షేత్రస్తాయిలో పరిశీలించి అవరమైన చర్యలను తీసుకోవాలని, అదేవిధంగా వచ్చిన అర్జీలను తిరస్కరించకుండా పరిష్కరించే విధంగా తీసుకోవాలన్నారు.ఈ వీడియో పి జి ఆర్ ఎస్ పర్యవేక్ష, భూ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇషా క్రిటికల్ కేర్, సూపర్ స్పెషాలిటీ ప్రారంభోత్సవం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** తెలంగాణ రాష్ట్రం హనుమకొండలో ఇషా హాస్పిటల్స్ సూపర్ స్పెషాలిటీ అండ్ క్రిటికల్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ హౌసింగ్, సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.ఆయన కు హాస్పటల్ వారు ఘన స్వాగతం పలికారు. క్రిటికల్ కేర్ యూనిట్ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ తన సోదరుడు డాక్టర్ పొడపాటి నరసింహం ఆహ్వానం మేరకు ఇషా హాస్పిటల్స్ వారి సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ నూతన ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇషా హాస్పిటల్ వారు ప్రజలకు మెరుగైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం హాస్పిటల్ ఎమ్మెల్సీ శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వెస్ట్ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మించారు.. మార్జిన్లకు గ్రావెల్ మరిచారు!



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మున్సిపాలిటీ పరిధిలోని కేసరిగుంట కాలనీ లో ప్రధాన రహదారి కు సిమెంట్ రోడ్డును ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపుల మార్జిన్లకు గ్రావెల్ ను ఏర్పాటు చేయలేదు. వాహనాలు ఎదురైనసమయంలో మార్జిన్ ను ఇవ్వడానికి పక్కకు తొలగాలంటే చోదకులు నానా అగచాట్లు పడుతున్నారు.గుత్తేదారుడు రోడ్డు నిర్మాణం ను చేపట్టి మార్జిన్లకు గ్రావెల్ ను ఏర్పాటు చేయక పోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా మార్జిన్లులకు గ్రావెల్ ను ఏర్పాటు చేయాలనే పలువురు కోరుతున్నారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా.కొత్తగా అందుబాటులోకి వచ్చిన తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ (102 వాహనాలను ) మార్కాపురం పట్టణంలో ఎమ్మెల్యే శ్రీ కందుల నారాయణ రెడ్డి ఈరోజు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కొత్తగా ఆరు అదునాతన సదుపాయాలతో మార్కాపురం జిల్లాకు 7 కొత్త తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాలు(102 వాహనాలు )అందుబాటులోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ సునీత తెలిపారు. తల్లి, శిశువులకు ఎదురయ్యే రవాణా సమస్యను తొలగించడం, ప్రసవానంతర సంరక్షణను మెరుగుపరచడం, అధిక ప్రమాద గర్భిణులకు అవసరమైన సమయంలో రవాణా అందించడం ద్వారా మాతా, శిశు మరణాలను తగ్గించడమే ఈ సేవల ప్రధాన లక్ష్యం అని జాయింట్ కలెక్టర్ శ్రీ పులి శ్రీనివాసులు తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు, రక్త హీనతతో బాధ పడుతున్న గర్భవతులను, గర్భవతులకు రక్తం ఎక్కించడం కోసం ఆసుపత్రులకు తరలించడానికి మరియు తదితర సేవలకు తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాలను వినియోగించనున్నామని జిల్లా ఇమ్యూనైజెషన్ అధికారి ణతీ. సుజన తెలిపారు. గర్భిణీ స్త్రీ ప్రసవం అనంతరం "తల్లి బిడ్డ, క్షేమంగా, ప్రభుత్వాసుపత్రి నుండి ఇంటికి "సురక్షితంగా, సౌకర్యవంతంగా, ఉచితంగా, ప్రయాణ సౌకర్యము కలిగించే కార్యక్

## పండుగగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలి! కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు ఆగస్టు 15 తారీఖున జరుపుకోనున్న 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండలాధికారులు,మునిసిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనేలా చూడాలన్నారు. పదో తారీకు నుంచి 15 తారీకు వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేటట్లు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వాతంత్రం ఎలా వచ్చింది, దాని ఆవశ్యకత అందరికీ తెలియ చేయవలసిన అవసరం ఉందన్నారు. మరీ ముఖ్యంగా నేటి యువతకు తెలియవలసిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది త్యాగదనుల సహకారంతో మనకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయని ఆయన అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఒక దీపావళి, సంక్రాంతి, దసరా పండుగ లాగా నిర్వహించుకోవాలన్నారు. ప్రజలందరూ స్వతంత్రంగా స్వతహాగా ఈ వేడుకల్లో పాల్గొని సెల్ఫీ వీడియోలు తీసుకొని అప్లోడ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యంగా, ప్రపంచ పటంలో భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉండే విధంగా లక్ష్యాలు నిర్దేశించుకోవడం జరగాలని ఆ విధంగా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటి మీద



మువ్వన్నెల జెండా ఎగరాలని ఆయన సూచించారు. ప్రాచీన ,చారిత్రక కట్టడాలు, ప్రభుత్వ భవనాలు, స్కూల్లు కాలేజీలు తదితరాలన్నీ మూడు రంగుల బల్బులతో వెలగాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని వ్యక్తిగతంగా పండుగ వాతావరణం నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. మండల అధికారులు జిల్లా అధికారులందరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు 'జ్ఞానజ్యోతి' రెండో ఏడాది శిక్షణ ప్రారంభం..!



పెద్దవడుగూరు, ఆగస్టు 11 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు 'జ్ఞాన జ్యోతి' రెండో సంవత్సర శిక్షణా తరగతులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారులు రాముడు, గురుప్రసాద్, హైస్కూల్ హెడ్మాస్టర్ పుల్లయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ విజయకుమారి, జిల్లా కార్యాలయ ప్రతినిధులు రహమతుల్లా, రామసుబ్బయ్య, జగత్, సూపర్వైజర్ వెంకటలక్ష్మి హాజరయ్యారు.మొదటిరోజు శిక్షణలో భాగంగా హాజరైన అంగన్వాడీ టీచర్లకు నమోదు ప్రక్రియను పూర్తి చేసి, స్వాగత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పరస్పర పరిచయాలు, ప్రీ–క్విజ్ నిర్వహించి శిక్షణా తరగతుల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో పాటించాల్సిన నియమావళితో పాటు 'నవచేతన', 'ఆధార్ శీల' అంశాలు, సున్నా నుంచి ఆరు సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల సంరక్షణ మరియు ఎదుగుదల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు.

## మత్స్యకారులు, ఆక్వా రంగానికి కూటమి ప్రభుత్వం పూర్తి అండ: మంత్రి డివిబిస్వామి



ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,సముద్రంలో వేటకు వెళ్లే ప్రతీ మత్స్యకారుడి ప్రాణ రక్షణ, వారి కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి డోలా. బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మత్స్యకారుల రక్షణార్థం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్రాన్స్పాండర్లను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా శాటిలైట్ ట్రాన్స్పాండర్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ పరికరాలను బోట్లలో ఉంచుకోవడం వల్ల సముద్రంలో ఏదైనా ప్రమాదం జరిగినా, ప్రతికూల వాతావరణం లేదా తుఫాను హెచ్చరికలు ఉన్నా, బోటు ప్రమాదవశాత్తూ పక్క దేశాల జలాల్లోకి వెళ్తున్నా బ్లూటూత్ ద్వారా మత్స్యకారుల స్మార్ట్ఫోన్లకు తక్షణ అలెర్టు వస్తాయన్నారు. అత్యవసర సమయాల్లో మత్స్యకారులు ఎస్.ఓ.ఎస్ సందేశాలను కంట్రోల్ రూమ్కు పంపి తమ ప్రాణాలనురక్షించుకోవచ్చని ఆయన వివరించారు. దీనికి తోడు వేటకు వెళ్లే ప్రతీ ఒక్కరికీ త్వరలోనే నాణ్యమైన లైఫ్ జాకెట్లను కూడా ప్రభుత్వం పంపిణీ చేయనుందని స్పష్టం చేశారు.మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్న మంత్రి, వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రూ. 20,000 ల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని చెప్పారు. వారి కష్టాన్ని గుర్తించి 50 ఏళ్లకే పింఛన్ మంజూరు చేస్తుండటంతో పాటు, సబ్సిడీపై వలలు, బోట్లు అందజేస్తున్నామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లి దురదృష్టవశాత్తూ అదృశ్యమైన మత్స్యకారుల కుటుంబాలకు వేగంగా డెత్ సర్టిఫికెట్లు ఇప్పించి, వారి కుటుంబాలకు తక్షణమే పింఛన్ ప్రమాద సహాయాన్నిఅందిస్తున్నామనితెలిపారు. మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీని సులభతరం చేసేందుకు ప్రత్యేకంగా డీజిల్ బంకుల ఏర్పాటుకు కూడా అనుమతులు తెస్తున్నట్లు వెల్లడించారు.

మౌలిక వసతుల కల్పనపై మాట్లాడుతూ, సింగరాయకొండ ప్రాంత మత్స్యకారుల సౌకర్యార్థం నూతనంగా ఆధునిక చేపల మార్కెట్నునిర్మించనున్నామని చెప్పారు. ఈ ప్రాంతంలో నివసించే యానాది సామాజిక వర్గానికి అన్ని వసతులతో కూడిన శాశ్వత నివాస సదుపాయంకల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని మత్స్య పరిశ్రమను మరింత బలోపేతం చేసేందుకు విశాఖపట్నం, భీమవరం ప్రాంతాలలో ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని, విశాఖ తీరంతో పాటు రాష్ట్రంలోని బీచ్లను పర్యాటకంగా ఎంతో అభివృద్ధిచేస్తున్నామన్నారు. పేద ప్రజలు, పేదల ఆకలి తీర్చడానికి కూటమి ప్రభుత్వం రూ. 5 లకే కడుపునిండా పౌష్టికాహారాన్ని ఇచ్చే అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించిందని ఆయన కొనియాడారు. మత్స్యకార సోదరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ మీకు తోడు ఉంటానని ఆయనహామీ ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట.. షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్(టిడిపి సీనియర్ నాయకులు)



పామూరు, ఆగస్టు 11, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు) కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల పరిపాలనలో "ప్రతి ఇంట సంతోషం.. ప్రతి ఒక్కరికి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని పామూరు 268 బూత్ పరిధిలో టిడిపి సీనియర్ నాయకులు షేక్ షంషూర్, టిడిపి పామూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ అన్నారు. మంగళవారం ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి ఆదేశాలతో పామూరు లో బూత్ నెంబర్ 268లో "ఇంటింటికి తెలుగుదేశం "ప్రచారంలో పాల్గొని టీడీపీ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమము గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సలాం ఖాజా మొహిద్దిను, షేక్ ఇమామే రసూల్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో కాపు, తెలగ, బలిజ సమ్మిట్ నందు కోలా ఆనంద్




క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ ఢిల్లీలో కాపు, తెలగ, బలిజ సమ్మిట్ (మహాసభ) జాతీయ స్థాయిలో కాపు సామాజిక వర్గాల ఐక్యతను చాటడానికి, తమ సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల సాధన కోసం నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక సమ్మెట్ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు శ్రీ సాన సతీష్ గారు, మాజీ మంత్రి, భీమిలి అసెంబ్లీ ఎమ్మెల్యే శ్రీ గంటా శ్రీనివాస్ గారితో పాటు బీజేపీ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల్లో ఉన్న తమ సామాజిక వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఇటువంటి సదస్సులు చాలా దోహదపడతాయని, తమ సామజిక వర్గాల ప్రధాన డిమాండ్ల లక్ష్యాలు మరియు తమకు అన్ని రిజర్వేషన్ల సాధనకు ఉద్యమించాలని కోలా ఆనంద్ తెలిపారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్లు కల్పించాలనే సుదీర్ఘ డిమాండ్ను జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, జనాభా నిష్పత్తికి అనుగుణంగా చట్టసభల్లో, నామినేటెడ్ పదవుల్లో తగిన రాజకీయ ప్రాధాన్యత



కల్పించాలని ఈ సమావేశంలో నేతలు కోరారు. కాపు కార్పొరేషన్కు ఏటా సుమారు 3,000 కోట్లు నిధులు కేటాయించేలా మరియు మహిళలకు మీవీజు రాయితీలు అందేలా ఒత్తిడి తీసుకురావడం. దేశ రాజధాని ఢిల్లీలో సమ్మిట్ నిర్వహించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, జాతీయ నాయకులకు ఈ సామాజిక వర్గాల సమస్యలను, ఓటు బ్యాంకు బలాన్ని స్పష్టంగా వివరించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా మరియు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో స్థిరపడిన బలిజ, కాపు నేతలను, అధికారులను, వ్యాపారవేత్తలను ఒకే చోటకు చేర్చడం. కాపు/బలిజ సామాజిక వర్గానికి చెందిన గొప్ప వీరులు, రాజులైన శ్రీకృష్ణదేవరాయలు జయంతి ఉత్సవాలను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాలని సమ్మెట్ లో కోరడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు.

## ప్రగతి బాట.. మారుమూల పల్లెలకు దారులు

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11: అమరావతి: మరో నేత్రం రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు, ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించే దిశగా మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలోని మరో 158 ఆవాసాలకు తొలిసారిగా రహదారి సౌకర్యం కల్పించేందుకు పరిపాలన అనుమతుల ప్రక్రియ పూర్తయింది. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.422.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం 347 కిలోమీటర్ల పొడవున 146 రోడ్లు, 19 వంతెనలు నిర్మించనున్నారు. ఐదేళ్లపాటు రహదారుల నిర్వహణ కోసం అదనంగా రూ.24.47 కోట్లు విడుదలయ్యాయి.

రాష్ట్రంలోని మైదాన ప్రాంతాల్లో జనజీవనానికి దూరంగా ఉన్న మారుమూల పల్లెలు, కుగ్రామాలు, ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. ఇప్పటికే 'అడవితల్లి బాట' పేరుతో అల్లూరి సీతారామరాజు,

# తిరుపతి పార్లమెంట్ నూతన కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన పార్లమెంట్ అధ్యక్షులు డా. పనబాక లక్ష్మి



అవిలాల, తిరుపతి క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ తిరుపతి నియోజకవర్గంలోని అవిలాల వద్ద నిర్మాణంలో ఉన్న తిరుపతి పార్లమెంట్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు డా. పనబాక లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాల కల్పనపై సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో సమగ్రంగా సమీక్షించారు. నిర్మాణ పనులను నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత గడువులో పూర్తి చేసి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా డా. పనబాక లక్ష్మి మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఒకే వేదికపై సేవలు అందించే సమగ్ర కేంద్రంగా తిరుపతి పార్లమెంట్ నూతన కార్యాలయం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు, పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు, నాయకులు మరియు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే శాశ్వత కార్యాలయంగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్ రెడ్డి , పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముని రామయ్య , పార్లమెంట్ సెక్రెటరీ విజయ్ కుమార్ , సోషియల్ మీడియా కోఆర్డినేటర్ రూపేష్ వర్మ పాల్గొన్నారు.

# కోట ఎస్సీ గురుకుల పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ తిరుపతి పార్లమెంటు పరిధి, నెల్లూరు జిల్లా కోటలోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. ఆ మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి లేఖ రాశారు. గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని ఐఐటీ–జేఈఈ, నీట్ కోచింగ్ అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి కల్పిస్తూ ఎంతోకాలంగా సేవలందిస్తున్న గురుకుల పాఠశాలను ఉన్నట్టుండి మూసివేయడం వల్ల వందలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కీలక నిర్ణయం తీసుకునే ముందు విద్యార్థులు, తల్లిదండ్రులతో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతో పాటు ఐఐటీ–జేఈఈ, నీట్ కోచింగ్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే అందుకోసం ఇప్పటికే కొనసాగుతున్న ఎస్సీ గురుకుల పాఠశాలను



MADDILA GURUMOORTHY
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
Tirupati Constituency – A.P.

- Member, Parliament Standing Committee Petroleum & Natural Gas
- Member Consultative Committee Ministry of Micro Small & medium Enterprises

Flat No: 202, Narmada Apartments, Dr. D.D. Marg, New Delhi - 110 001
Mob: +91 9985841414
Tel: 011-2334 0219

To,
Dr Dola Sree Bala Veeranjaneya Swamy Garu,
Hon'ble Minister for Social Welfare,
Government of Andhra Pradesh

Subject: Request to continue academics at Dr B.R. Ambedkar SC Gurukulam School, Kota in the interest of the public – Regards.

Dear Sir,

In view of the above, I request you to kindly,

1. Withdraw the decision to close the Dr. B.R. Ambedkar SC Gurukulam at Kota and allow the institution to continue functioning.
2. Explore establishing the proposed Centre of Excellence separately, either at the same premises without affecting the functioning of the Gurukulam or at any other suitable alternative location.

I therefore request your personal intervention and urgent action in the matter to ensure that the educational interests and future of the SC students are fully protected.

Thanking you,

Warm Regards,
(Maddila Gurumoorthy)

D. No. 22-4-?/?, Karakambadi Road, Bank Employees Colony, Mangalam, Tirupati, Tirupati District, Andhra Pradesh – 517507.
Landline: +91 877-2990615 / Mobile: +91 9985841414



మూసివేయడం సరైన విధానం కాదని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగిస్తూ, అవసరమైతే అదే ప్రాంతంలో ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఎస్సీ విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కోట ఎస్సీ గురుకుల పాఠశాలను కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించాలి! కలెక్టర్ రాజబాబు



ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు ఎల్ నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేలా ద్విముఖ వ్యూహంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్.పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎల్ నినో వలన ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉంటాయని నిపుణులు చెప్తున్న నేపథ్యంలో వరి సాగు చేస్తున్న రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని చెప్పారు. తద్వారా వారి జీవనోపాధికి ఇబ్బంది లేకుండా చూడడంతో పాటు జిల్లా జీ.డీ.పీ. మరియు జీ.వీ.ఏ. తగ్గకుండా చూడవచ్చు అన్నారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా 6700 లకు పైగా ఎకరాలను గుర్తించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు, వాటిలో అంతర పంటలను సాగు చేయడము ద్వారా ఏటా వస్తున్న ఆదాయానికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు సేవా కేంద్రాల వారీగా సమావేశాలు నిర్వహించి ఈ విషయాలను తెలియజేయాలని దిశా నిర్దేశం చేశారు. వారికి అవసరమైన విత్తనాలను అందజేయాలన్నారు. తక్కువ నీటి వినియోగంతో ఉద్యాన పంటల సాగుకు ముందుకు వస్తున్న రైతులకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందించాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో తాగునీటి కోసం చెరువులను నింపేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో చెరువులు, బోర్ల కింద సాగు చేయవద్దని రైతులకు చెప్పాలన్నారు. ఆయా బోర్లు ఉన్న ప్రాంతాలలో భూగర్భ నీటిమట్టం ఏ స్థాయిలో ఉన్నదో అంచనా వేయాలని అధికారులకు ఆయన చెప్పారు. చేపల వేట కోసం చెరువులలోని నీటిని విడుదల చేస్తే ఊరుకోబోమన్నారు. త్రాగునీటిని చేపల చెరువులకు మళ్ళించినా, అక్రమంగా సాగుకు వినియోగించినా కఠిన చర్యలు తప్పవన్నారు. పశు గ్రాసానికి కొరత లేకుండా చూడాలని, పశు గ్రాసం క్రయవిక్రయాల కోసం సమన్వయం చేసేలా ప్రత్యేక మొబైల్ యాప్ ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయ సీజన్ ఊపందుకోనందున కూలీలకు వి.బి.జి.రాంజీ పథకం కింద ఉపాధి కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఎల్ నినో ప్రభావం జిల్లాపై పడకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈసమావేశంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా పశుసంవర్ధక అధికారి రవికుమార్, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, ఆర్. డబ్ల్యు. ఎస్. ఎస్. ఈ. నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, ఆత్మ పి.డీ. రత్న మంజుల, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి, భూగర్భ నీటి వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రిషి రెడ్డి కుమార్తె 'ధన్వీకా రెడ్డి' నామకరణ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి





క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ రిషి రెడ్డి కుమార్తె నామకరణ మహోత్సవం శుభకార్యానికి తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సమక్షంలో చిన్నారి 'ధన్వీకా రెడ్డి' వేడుకలో డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పాపను ఆశీర్వదించారు చిన్నారి ధన్వీకా రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, విద్యాబుద్ధులతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# జాతీయ మెరిట్ ఉపకార వేతనాలకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవతిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుకుంటున్న ఐదుగురు విద్యార్థులు జాతీయ మెరిట్ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. 2025–26విద్యా సంవత్సరానికి గాను జాతీయ మెరిట్ ఉపకార వేతనాలు కోసం పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగానే వరదయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 8వ తరగతి విద్యార్థులు శరణ్య,ప్రణీత,జ్ఞానేశ్వర్,ఏకాంత్,హాసిని జాతీయ మెరిట్ ఉపకార వేతనాలకు ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం రమణయ్య పేర్కొన్నారు. ఉపకార వేతనాల ద్వారా ఒక్కొక్కరికి ఏడాదికి 12 వేల రూపాయలు మంజూరు కానున్నాయి. ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేంతవరకు ఈ ఉపకార వేతనాలు విద్యార్థులకు అందనున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ మెరిట్ ఉపకార వేతనాలకు ఎంపికైన ఐదుగురు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రమేశ్ కుమార్ ఉపాధ్యాయులు పల్లిపట్టు నాగరాజు తదితరులు అభినందించారు.

# ప్రజల భాగస్వామ్యంతో జాతి నిర్మాణం

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 10: అమరావతిలో వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు, ప్రజలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించడం ద్వారా జాతి నిర్మాణానికి సహకరించాలని అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్'ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. 'రోడ్ డాక్టర్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా జీరో పాత్‌హోల్ మిషన్ చేపట్టాలని ఆదేశించారు. గుంతలు పడిన రోడ్లను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేపడితే ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అవుతారని సీఎం తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ప్రజల నుంచి వచ్చిన స్పందనే ఇందుకు నిదర్శనమన్నారు. జులై నెలలో రాష్ట్రం 10.70 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని చంద్రబాబు తెలిపారు. ఎల్‌నినో ప్రభావం పెరిగే అవకాశం ఉన్నందున రానున్న సమస్యలను



ముందుగానే అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## గుడ్ టచ్ మరియు బ్యాట్ టచ్"విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న.. ఎస్ ఐ కె అనుక్



**పామూరు, ఆగస్టు 11, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)**విద్యార్థుల భవిష్యత్తు, భద్రత కోసం పామూరు సబ్ ఇన్స్పెక్టర్ కె అనుక్ స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులు తో పాఠశాలల్లో "గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్" (మంచి స్పర్శ – చెడు స్పర్శ) పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టడానికి, వారు తమను తాము రక్షించుకునేలా పోలీసు శాఖ ఈ ప్రత్యేక చొరవ తీసుకుంది.హాౌపిల్లలకు సులభంగా అర్థమయ్యేలా సబ్ ఇన్స్పెక్టర్ కె అనుక్ విద్యార్థులకు ముఖ్యమైన విషయాలు, భద్రతా నియమాలు స్పష్టంగా గురించారు. అందులో భాగంగా గుడ్ టచ్ (మంచి స్పర్శ) అంటే ఏ స్పర్శ అయితే పిల్లలకు ఆనందాన్ని, సురక్షితమైన అనుభూతిని ఇస్తుందో దానిని 'గుడ్ టచ్' అంటారు.

హాౌతల్లిదండ్రులు ఇచ్చే కౌగిలింతలు, ఉపాధ్యాయులు భుజం తట్టడం, స్నేహితులు ఇచ్చే 'హై–ఫైవ్' మరియు డాక్టర్లు పరీక్షించడం.హాౌ బ్యాడ్ టచ్ (చెడు స్పర్శ) అంటే ఏ స్పర్శ అయినా పిల్లలను భయపెట్టినా, అసౌకర్యానికి లేదా అసహ్యానికి గురిచేసినా అది 'బ్యాడ్ టచ్' అవుతుంది.

హాౌసాధారణంగా స్విమ్సూట్ (ఈత దుస్తులు) ధరించినప్పుడు శరీరం ఏ భాగాలు అయితే కప్పబడి ఉంటాయో (ఛాతి, రెండు కాళ్ల మధ్య భాగం, వెనుక భాగం మరియు పెదవులు), ఆ భాగాలను ఇతరులు ఎవరూ తాకకూడదు, రి తెలిసిన అనంతరం తయాన్ని వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా మీరు నమ్మే పెద్దవారికి దాచకుండా చెప్పాలి.హాౌతాకకూడని చోట ఎవరైనా తడిమితే, భయపడకుండా 'డోంట్ టచ్ మీ' అని గట్టిగా అరవాలి.

అలాగే హాౌతల్లిదండ్రులుగా ఇది ప్రతి ఒక్కరి బాధ్యత. అనేది చెప్పాలి. పిల్లలను ఎలా పెంచాలి. పిల్లలకు అర్థమయ్యే విధంగా వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కటకం సజన, ఆధ్వర్యంలో పిల్లల చేత మొక్కలు నాటారు .ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో అండగా నిలిచిన సీఎంఆర్ఎఫ్ సహాయం






**పామూరు, ఆగస్టు 11, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)** కనిగిరి అమరావతి గ్రౌండ్స్.నందు నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని 64 మంది లబ్ధిదారులకు రూ.40,03,016/– విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.అనారోగ్యంతో ఆసుపత్రి ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ సహాయం కేవలం ఒక చెక్కు కాదుకష్టకాలంలో కొండంత భరోసా అని ఆపదలో ఉన్న ప్రతి కుటుంబం కన్నీటిని తుడిచేలా మీకు మేమున్నాం అనే ధైర్యాన్ని అందిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు అని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ , పామూరు మండలం టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు అన్నారు.

## నేడు జరుగు టిడిపి విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి.. బొల్లా నరసింహారావు(పామూరు మండల టిడిపి అధ్యక్షులు)



**పామూరు, ఆగస్టు 11, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)** ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ శాసన సభ్యులు, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలమేరకు ప్రతి నెలలో రెండవ బుధవారం , రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నిర్ణయం మేరకు స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నేటి ఉదయం ఉదయం 10.00 జరుగును.కావున టిడిపి ముఖ్య నాయకులు, 25 గ్రామ పంచాయతీ అధ్యక్ష,కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిస్, యూనిట్ ఇంచార్జిస్, బూత్ కమిటి ఇంచార్జిస్, టిడిపి మహిళ విభాగం నాయకులు హాజరు కావలసిందిగా పామూరు మండల టిడిపి అధ్యక్షులు బోల్లా నరసింహారావు ఒక ప్రకటనలో కోరారు.

## పెద్దవడుగూరులో ఘనంగా చౌడేశ్వరీ దేవి జయంతి వేడుకలు..!




**పెద్దవడుగూరు ఆగస్టు 11 ( క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము ) :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శ్రీ చౌడేశ్వరీ దేవి జయంతి వేడుకలను మంగళవారం భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాస చివరి రోజైన అమావాస్యను పురస్కరించుకుని ఆలయంలో ఉదయాన్నే అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారిని నూతన వస్త్రాలు, వివిధ రకాల కాయగూరలు తో నయనమనోహరంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. రాత్రి వేళ ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద ఎత్తున దీపారాధనలు చేసి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి, అనంతరం ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, స్థానిక గ్రామ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న యారవ రమా శ్రీనివాస్ (కనిగిరి ఏఎంసీ చైర్మన్)



**పామూరు, ఆగస్టు 11, క్రైం కౌంటర్( ఏడుకొండలు)** రాజకీయంగా సేవలు అందించడంతోపాటు, కష్ట సమయంలో పేదవారికి అండగా ఉంటూ, ప్రమాదాలు జరిగినప్పుడు మానవత్వం చాటుకున్న కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసుని కనిగిరి నియోజకవర్గం ప్రజలు అభినందనలు తెలిపారు.కనిగిరి శివారు ప్రాంతంలో ప్రమాదవశాత్తు బైక్ మీద నుండి జారిపడి చికత్స పొందుతున్న కనిగిరి చెక్ పోస్ట్ ఉద్యోగి జిలాని ని కనిగిరి ప్రముఖ వైద్యశాల గోపీనాథ్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ లో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అరుంధతి, డాక్టర్ కె.వి. శ్రీరామ్ ప్రసాద్, ఎ. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు....చేయడం జరిగింది.ఈ పరామర్శ లో పామూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు , ఏఎంసీ డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు భూ హక్కులు కల్పించాలి!-మంత్రి స్వామి



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు**,గయాల్, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. టంగుటూరు మండలం లోని తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో ఒంగోలు ఆర్డీవో, కొండపి,మర్రిపూడి, జరుగుమల్లి, టంగుటూరు, పొన్నలూరు మండలాల తహసీల్దార్లతో ఆయన మంగళవారంసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో గయాల్ భూములు ఆన్ లైన్ లో నమోదు కాకపోవడం, గతంలో పాసుపుస్తకాలు ఉన్నప్పటికీ 22ఏ లో నమోదు కావడం వంటి సమస్యలతో వేలాదిమంది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించాలని, జిల్లా స్థాయిలో పరిష్కారం కాని భూ సమస్యలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలను తీసుకుని అర్హులైన పేదలకు భూమి హక్కులు కల్పించాలని, నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రెవెన్యూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**మార్కాపురం పట్టణం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్యాంకులో స్వల్ప అగ్ని ప్రమాదం...విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బ్యాంకులో చలరేగిన మంటలు..
ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పి వేసిన అగ్నిమాపక సిబ్బంది...

## ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత.. డాక్టర్ పి మల్లికార్జున్ రెడ్డి



**పామూరు, ఆగస్టు 11, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)** గ్రామ ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత అని మల్లికార్జున్రెడ్డి సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ పోలినేని మల్లికార్జున్ రెడ్డి మంగళవారం అన్నారు. యువ సముద్రం వ్యవస్థాపకులు డాక్టర్ పి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిత్యం జరుగుతున్న ఉచిత మెడికల్ క్యాంపు లో భాగంగా పామూరు మండలం పాత రేణిమడుగు గ్రామంలో 37 వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. పామూరు 'మల్లికార్జున్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఈ క్యాంపులో ప్రత్యేకత ఏమిటంటే రాత్రి 10 వరకు కూడా పేషెంట్లకు ఉచిత సేవలు అందించడం గ్రామ ప్రజలు అభినందించారు.ఈ క్యాంపులో సుమారు 400 మంది రోగులకు ఉచితంగా ఓపి పరీక్షలు చేశారు. అలాగే ఉచితంగా బిపి, ఈసీజీ మరియు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించిన వైద్యులు డాక్టర్ పి. మల్లికార్జున్ రెడ్డి ప్రజలు అభినందించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 254 క్రిష్ణా బుధవారం 12- 08 - 2026 పేజిలు : 4 వెల. 2




## క్రైం కౌంటర్

## కుటుంబ సభ్యులందరికీ నమస్కారం..

ఈ నెల ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పల్నాడు జిల్లా సత్తెనపల్లి లోని " క్రైం కౌంటర్ పత్రిక " ఉమ్మడి రాష్ట్రాల కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరుగుతాయని చెప్పుటకు సంతోషిస్తున్నాం. మన పత్రిక ఎడిటర్ వర ప్రసాద్ గారు నిర్వహించే కార్యక్రమానికి ప్రతీ కుటుంబ సభ్యులు, అభిమానులు తప్పక హాజరై పత్రికా ప్రతిష్టను పెంచాలని కోరుచున్నాము..

నోట్ :- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి యంగ్ డిఎస్పీ తో పాటు పలువురు అతిథులు పాల్గొననున్నారు


మీ..

ఎడిటర్

# విద్యార్థుల భవిష్యత్తుకు అండగా దాతృత్వం

### కాచవరం పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువైన రాత పుస్తకాలు పంపిణీ





**ఎన్టిఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):**కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ మొగులూరు ఎలీషా విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, కాపీ రైటింగ్, ఎక్కాల పుస్తకాలు తదితర సుమారు రూ.10 వేల విలువైన రాత పుస్తకాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయులు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాలుగా డాక్టర్ మొగులూరు ఎలీషా పాఠశాలకు ఆత్మీయ దాతగా అండగా నిలుస్తూ, విద్యార్థుల అవసరాలకు సహకరిస్తున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు భవాని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు.

డాక్టర్ మొగులూరు ఎలీషా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడిక, సంస్కారం అలవర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో తాము కూడా ఇతరులకు సహాయం చేస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులు కొమ్మూరి వెంకట్రావు, ప్రవల్లిక, రాజ్‌కుమార్ ఆత్మవిశ్వాసంతో ప్రసంగించగా, వారి ప్రతిభను అభినందించిన పాస్టర్ పాల్ అనిల్ ఒక్కొక్కరికి రూ.100 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. అనంతరం పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు డాక్టర్ మొగులూరు ఎలీషాను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ పాల్ అనిల్, తల్లిదండ్రులు రామారావు, నగీన, రంజాన్ బీ, ఖాసీం బీ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా.. బ్రిలియంట్స్ విద్యార్థుల ఘన ర్యాలీ

### స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుతూ జాతీయ జెండాలతో విద్యార్థుల సందడి




**ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం,ఆగస్ట్ 11(క్రైం కౌంటర్ బ్యూరోచీఫ్ సల్మాన్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నంలోని బ్రిలియంట్స్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మి షా ఐఏఎస్ పిలుపు మేరకు ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు చేతుల్లో త్రివర్ణ పతాకాలు పట్టుకుని దేశభక్తి నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు సహకరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ వాహనాలు ప్రారంభించిన బొండా ఉమా

### అత్యవసర వేళల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఉచిత రవాణా.. ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలోపేతమే లక్ష్యం







**క్రైం కౌంటర్ న్యూస్ ఆగస్టు 11:** తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి క్రిటికల్ కేర్ విభాగం వద్ద మంగళవారం నూతన తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ వాహనాలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సురక్షితమైన ఉచిత రవాణా అందించేందుకు నూతన వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తల్లి, బిడ్డల ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ సేవలకు ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు.గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ వైద్య వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని బొండా ఉమా పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తూ మందులు, వైద్య పరీక్షలు, ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం పడకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే మహిళలకు అవసరమైన కిట్లు, పౌష్టికాహారం, వైద్య సదుపాయాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రమాదాలు, ఇతర కారణాలతో మృతి చెందిన పేదల మృతదేహాలను ఉచితంగా ఇంటికి చేర్చేందుకు మహాప్రస్థానం వాహనాలు కూడా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని క్రిటికల్ కేర్ సెంటర్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి పేదలకు అత్యాధునిక అత్యవసర వైద్య సేవలు అందిస్తామని బొండా ఉమా వెల్లడించారు. పేదలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.


# షిరీన్ బేగం కుటుంబానికి హోంమంత్రి పరామర్శ



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగస్టు 11:** అజిత్‌సింగ్‌నగర్ గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం కుమార్తె అఫీఫా (24) మృతి చెందడం తీవ్ర విషాదకరమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం విజయవాడలోని షిరీన్ బేగం నివాసానికి వెళ్లిన హోంమంత్రి ఆమెను, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కన్నబిడ్డను కోల్పోవడం ఏ తల్లిదండ్రులకైనా తీరని వేదన అని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తీరును, గాయపడిన వారి వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అఫీఫా మృతికి చితంగా ఇంటికి చేర్చేందుకు మహాప్రస్థానం వాహనాలు కూడా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. విజయవాప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

# చంద్రబాబుపై విమర్శించే నైతిక హక్కు అరుణ్‌కు లేదు

### చంద్రబాబుపై విమర్శలా.. అరుణ్‌కు నైతిక హక్కు లేదన్న తంగిరాల సౌమ్య



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగస్టు 11:**నందిగామ: సీఎం చంద్రబాబు నాయుడుపై ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు.భూ సర్వే పేరుతో గత వైసీపీ ప్రభుత్వం రైతుల పాస్‌పుస్తకాలపై అప్పటి సీఎం జగన్ ఫొటోలను ముద్రించిందని విమర్శించారు.ప్రభుత్వ పత్రాలను పార్టీ ప్రచార సాధనాలుగా మార్చింది మీరేనని మండిపడ్డారు.1923 తర్వాత 2023లో భూ సర్వే నిర్వహించి మహాయజ్ఞం చేసినట్లు చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు నుంచైనా వైసీపీ నేతలు గుణపాఠం నేర్చుకోవాలని సూచించారు.చంద్రబాబు గతంలో నిర్వహించిన భూ సర్వేనే కొనసాగిస్తున్నారనడం హాస్యాస్పదమన్నారు.

కూటమి ప్రభుత్వం రైతుల భూ హక్కులకు భరోసా కల్పించేలా చర్యలు చేపడుతోందని తెలిపారు.

రాజకీయ ముద్రలు, వ్యక్తిగత ప్రచార చిత్రాలకు తావులేకుండా ప్రభుత్వ రాజముద్రతో పాస్‌పుస్తకాలు అందిస్తున్నామని చెప్పారు.రైతులకు అవసరమైన సదుపాయాలతో పాస్‌పుస్తకాలు అందించి భూ హక్కులకు రక్షణ కల్పించడమే లక్ష్యమన్నారు.గతంలో ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయ ప్రచారానికి ఉపయోగించిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.చంద్రబాబు పాలనలో రైతు సంక్షేమం, భూ హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు.

## చేయూత పింఛన్లకు కొత్త దరఖాస్తుల స్వీకరణ.

ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి: ఎంపీడీవో ఏ. రాములు.




క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:: తెలంగాణ ప్రభుత్వం చేయూత సామాజిక భద్రత పింఛన్ల కింద కొత్త పింఛన్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని రామన్నపేట ఎంపీడీవో ఆర్. రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలి దశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వైకల్యాలతో బాధపడుతున్న వారికి చేయూత పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామపంచాయతీ లేదా వార్డు కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. గతంలో దరఖాస్తు చేయని వారు, అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించని వారు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఆగస్టు 31, 2026 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఏ . రాములు కోరారు.


## పోహరాఘడ్‌లో బంజారా సేవా దళ్ రాష్ట్ర కమిటీ ఏర్పాటు

రాష్ట్ర అధ్యక్షుడిగా రఘురాం రాథోడ్ ఏకగ్రీవ ఎన్నిక



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11: మహారాష్ట్రలోని పవిత్రమైన పోహరాఘడ్ మరెమ్మ యాడి దేవాలయం, సేవాలాల్ మహారాజ్ మఠంలో బంజారా సేవా దళ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బంజారా సేవా దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు నేనావత్ అజయ్ నాయక్, పోహరాఘడ్ పీఠాధిపతి శేఖర్ మహారాజ్, గౌరవ అధ్యక్షులు రామ్‌చందర్ నాయక్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 150 మంది బంజారా సేవా దళ్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రఘురాం రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అశోక్ రాథోడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు పీఠాధిపతి శేఖర్ మహారాజ్ కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మరెమ్మ యాడి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంజారా సమాజ ఐక్యత, హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం బంజారా సేవా దళ్ నిరంతరం కృషి చేస్తుందని వ్యవస్థాపక అధ్యక్షులు నేనావత్ అజయ్ నాయక్ తెలిపారు. తెలంగాణలోని మైదాన ప్రాంత గిరిజనులకు ఎలాంటి అన్యాయం జరిగినా వారి పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన రాష్ట్ర అధ్యక్షుడు రఘురాం రాథోడ్ పేర్కొన్నారు.

## కృష్ణానది ఒడ్డున ముసలి ప్రత్యక్షం.. కలకలం



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11: గుంటూరు జిల్లా, తుళ్లూరు: కృష్ణానది ఒడ్డున మొసలి ప్రత్యక్షం కావడంతో స్థానికుల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. తుళ్లూరు మండలం తలాయిపాలెం శివక్షేత్రం సమీపంలో నది ఒడ్డున మొసలి సంచరిస్తున్న దృశ్యాలను పలువురు స్థానికులు గమనించారు.నదిలో నుంచి ఒడ్డుకు వచ్చిన మొసలి కొద్దిసేపు అక్కడ సంచరించిన అనంతరం తిరిగి నదిలోకి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. మొసలిని చూసిన కొందరు స్థానికులు వీడియోలు తీసినట్లు సమాచారం.కృష్ణానదిలో మొసలి ప్రత్యక్షం కావడంతో నదిలోకి వెళ్లే భక్తులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే ఒడ్డున కనిపించింది ఒక్క మొసలేనా.. నదిలో కంటికి కనిపించకుండా మరెన్ని మొసళ్లు సంచరిస్తున్నాయోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి కృష్ణానది పరివాహక ప్రాంతంలో పరిస్థితిని పరిశీలించి, ప్రజలకు అవసరమైన భద్రతా సూచనలు జారీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అనుమానంతో భార్యను కాలితో తొక్కి హతమార్చిన భర్త



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11: అనుమానం పెనుభూతమైంది. ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో భర్త భార్యను సీసీ రోడ్డు పై పడేసి మెడ పై ఛాతి పై కాలితో బలంగా తొక్కడం తో అక్కడికక్కడే మృతి ఈ సంఘటన పెన్ పహాడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నూర్జవాన్ పేట లో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు,స్థానికులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పెన్ పహాడ్ మండల పరిధిలోని నూర్జవాన్ గ్రామనికి చెందిన బానోతు రవి .మృతురాలు బానోతు సునీత (36) భార్య భర్తల మధ్య గతకొద్ది రోజులుగా భార్య పై అనుమానంతో తరచు గొడవ పడేవారు భార్య సునీత ను పలుమార్లు వేదిచడమే కాకుండా చంపేస్తా అని బెదిరింపులకు గురిచేసేవాడు అదే క్రమంలో సోమవారం రాత్రి 7 గంటల సమయం లో మృతురాలి భర్త బానోతు రవి చంపుతాడేమో అని భయంగా ఉందంటూ మృతురాలు సూర్యపేట చదువుకుంటున్న కుమారుడు శ్రీషాంత్ కు ఫోన్ చేసి చేపింది ఆ తర్వాత రాత్రి 9 గంటల సమయంలో రవి తన భార్యతో గొడవ పడి సీసీ రోడ్డు పై క్రింద పడేసి మెడ పై ఛాతి పై కాలితో బలంగా తొక్కగా సునీత అక్కడికక్కడే సృహ తప్పి పడిపోయింది గమనించిన స్థానికులు అంబులెన్స్ లో ఆమెను సూర్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు తల్లి మరణ వార్త విన్న కుమారుడు శ్రీశాంత్ ఆసుపత్రికి చేరుకుని కన్నీరు మున్నీరయద్యాడు తల్లి చంపిన తండ్రి బానోతు రవి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలానికి చేరుకుని సి.ఐ జి.రాజశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు ఆయన వెంట ఎస్ ఐ బాలు నాయక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు

## మూఢనమ్మకాలను పెంచేలా 'వరుణ యాగం' నిర్వహించడం విడ్డూరం.

శాస్త్రీయ పరిష్కారాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:చిట్యాల: రాకెట్, హైటెక్ యుగంలో శాస్త్ర, సాంకేతిక రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం 'వరుణ యాగం' నిర్వహించడం విడ్డూరంగా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సకాలంలో వర్షాలు కురవని పరిస్థితుల్లో సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం.. మూఢనమ్మకాలను ప్రోత్సహించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలను నివారించాల్సిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసులు సైతం కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆశ్చర్యం కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### కాలువ పనులు పూర్తి చేయాలి

పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువల రెండో దశ పనులకు నిధులు మంజూరైనప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లు పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని వీరారెడ్డి ప్రశ్నించారు. పనులను సకాలంలో పూర్తి చేయకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.సీపీఎం మండల కమిటీ అధ్యక్షుడు అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, నెలికంటి నర్సింహ, పంది నరేష్, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహ, గుడిసె లక్ష్మీనారాయణ, కందగట్ల గణేష్, జిట్ట స్వామి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన త్రైవ్ ఫర్ యూత్ స్వచ్ఛంద సంస్థ

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11: అమెరికా కేంద్రంగా పేద ప్రజలకు సేవలందిస్తున్న త్రైవ్ ఫర్ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అరుల్ కాలనీలో బీబీసీ క్రైస్తవ ప్రార్థనా మందిరంలో 15 పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు ప్రభేష్ ఎర్నేని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభేష్ ఎర్నేని మాట్లాడుతూ.. కరోనా సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆహారం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందించడంతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన చిన్నారులు, విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్నామని చెప్పారు. యువతకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీబీసీ మినిస్ట్రీస్ ఫాస్టర్ రవికుమార్, సంఘ పెద్దలు ప్రవీణ్, చిట్టిబాబు, అనిల్, శ్యాంసన్, దీపిక తదితరులు పాల్గొన్నారు.




## భూగర్భ జల సంరక్షణకే 'జలసిరి' : సర్పంచ్ జువ్వి నర్సింహ్మ

ధర్మోజిగూడెంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11: భూగర్భ జల సంరక్షణ కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలసిరి' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ తెలిపారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో బుధవారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంకుడు గుంత నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... వర్షపు నీరు వృథాగా పోకుండా నిల్వ చేసేందుకు, భూగర్భ నీటి మట్టాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రామాల్లో నీటి కొరత తీరాలంటే భూగర్భ జలాలు పెరగాలని, అది ఒక్క ఇంకుడు గుంతలతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రజలందరూ ముందుకు వచ్చి సాధ్యమైనంత వరకు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామిడి సంధ్య, ఐతరాజు శారద, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంతంగిలో జడ్పీ సీఈఓ శోభారాణి పర్యటన

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:, :మండల పరిధిలోని పంతంగి గ్రామంలో జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జడ్పీ సీఈఓ) శోభారాణి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫారమ్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ?పాఠశాల పర్యటన అనంతరం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సీఈఓ పరిశీలించారు. పూర్తయిన గృహాలను పరిశీలించడంతో పాటు, ఇంకా నిర్మాణంలో ఉన్న పెండింగ్ ఇండ్ల వివరాలను సంబంధిత హౌసింగ్ ఏఈని అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీలత, గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్, పంచాయతీ కార్యదర్శి పద్మజ, హౌసింగ్ ఏఈ పవన్ కళ్యాణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

## లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:** గర్భధారణ సమయంలో మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన పోషకాహారంతో పాటు వైద్యుల సలహాలు తప్పనిసరిగా పాటించాలని ప్రముఖ వైద్యులు సూచించారు.

మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కళాశ్రీ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.? లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎండి అత్ హర్ పాషా అధ్యక్షత వహించగా.. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, రీజియన్ చైర్‌పర్సన్ సంజీవరెడ్డి, జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.?సదస్సులో వైద్యులు డాక్టర్ వై. సూర్యశ్రీ, డాక్టర్ ప్రశాంతి రెడ్డి, డాక్టర్ అవ్వరు శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ.. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్, ఫోలిక్ యాసిడ్, క్యాల్షియం మాత్రలు వాడాలని సూచించారు. పరిశుభ్రమైన నీరు, తగినంత విశ్రాంతి తల్లి-బిడ్డల ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు. అధిక రక్తపోటు, తీవ్రమైన తలనొప్పి, కాళ్ల వాపులు లేదా బిడ్డ కదలికలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని హెచ్చరించారు. సురక్షిత ప్రసవం కోసం కుటుంబ సభ్యుల సహకారం చాలా కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి దాచేపల్లి రాజు గుప్తా, కోశాధికారి బత్తిని రఘు, నాంపల్లి రమేష్ గుప్తా, తిరందాసు జగన్ నాథ్, కాసుల వెంకటేశం గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గొప గోని లక్ష్మణ్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సిలివేరు మంగయ్య, వనం రాజు, సంపూర్ణ చారి, పోలోజు రాజు, పోలోజు శ్రీనివాస చారి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారుల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేయాలి



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:** కిరాణం, ఫాన్సీ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్‌హౌస్‌లో ఏఐసీసీ నాయకుడు రామ్‌రెడ్డి సర్వోత్తమరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలని, అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోరిశెట్టి లక్ష్మాది, కక్కిరేణి చంద్రశేఖర్, అసోసియేషన్ అధ్యక్షుడు వెంపటి రమేష్, కార్యదర్శి పాలవరపు నరసింహారావు, కోశాధికారి చల్లా విశ్వనాథం, సభ్యులు పోతుగంటి వెంకటేశ్వర్లు, చల్లా లక్ష్మయ్య, బెలిదే రాజేష్, సోమ ప్రవీణ్‌కుమార్, గుండా వెంకన్న, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీపై ఇక జాప్యం వద్దు -వెంటనే ప్రకటించాలి

## సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి

## 17న ఖమ్మం కలెక్టరేట్ వద్ద పి ఆర్ టి యు మహాధర్నాను విజయవంతం చేయాలి

## కూసుమంచి మండల ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు పిలుపు

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:** పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నూతన పీఆర్సీని ప్రకటించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు తీవ్ర నష్టం జరుగుతోందని పి ఆర్ టి యు కూసుమంచి మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా జాప్యం చేయకుండా వెంటనే నూతన పీఆర్సీని ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ నెల 17వ తేదీన పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు కూసుమంచి మండలంలోని ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని శీలం ఆంజనేయులు కోరారు. పీఆర్సీని వెంటనే ప్రకటించడం, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయడం, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించడం వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పి ఆర్ టి యు నిరంతరం





పోరాటం కొనసాగిస్తోందని, ఈ పోరాటంలో ఉపాధ్యాయులందరూ ఐక్యంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. 17న ఖమ్మంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయడం ద్వారా ఉపాధ్యాయుల ఐక్యతను ప్రదర్శించి, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావాలని శీలం ఆంజనేయులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఎం. సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.వి. రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదే వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టిలో బైపాస్ రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి..

## ఏళ్లుగా హామీలకే పరిమితమైన బైపాస్ రోడ్డు.. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:**సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో ఏళు ్లగా హామీలకే పరిమితమైన బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి హెచ్. దాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంగ్టి మండల కేంద్రం కావడంతో ప్రతిరోజూ చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది వాహనాలు ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగిస్తున్నాయని, దీంతో పట్టణంలో వాహనాల రద్దీ పెరిగి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రధాన రహదారి కూడా అధ్వానంగా మారి అనేక చోట్ల గుంతలు ఏర్పడ్డాయని, వర్షాకాలంలో రోడ్డుపైనే వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కంగ్టిలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామని ఎన్నో ఏళ్లుగా హామీలు ఇస్తున్నప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పట్టణంలోని ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ తగ్గడంతో పాటు ప్రజలకు సురక్షితమైన, సులభమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజల చిరకాల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా తక్షణమే స్పందించి బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టి, పనులను ప్రారంభించాలని హెచ్. దాస్ కోరారు.

# వక్ఫ్ భూముల సర్వే నంబర్లపై సవరణకు సిఫారసు



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:** మల్కాజిగిరి మండలంలోని పలు సర్వే నంబర్లను వక్ఫ్ భూముల జాబితాలో తప్పుగా చేర్చిన అంశంపై తెలంగాణ వక్ఫ్ బోర్డు స్పందించింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి, రిజిస్ట్రేషన్--స్టాంపుల శాఖ లేఖల ఆధారంగా వివరాలను పరిశీలించిన వక్ఫ్ బోర్డు.. సంబంధిత గెజిట్ నోటిఫికేషన్‌లో సవరణలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలిపింది.

వక్ఫ్ గెజిట్ నంబరు 37, తేదీ 13-09-2001లో సర్వే నంబర్లు 3, 103, 104, 105, 145, 146, 147, 148 నుంచి 154 వరకు మల్కాపూర్ గ్రామానికి చెందినవిగా పేర్కొన్నట్లు బోర్డు స్పష్టం చేసింది. అయితే రిజిస్ట్రేషన్ శాఖ రికార్డుల్లో అవి మల్కాజిగిరి గ్రామానికి చెందినవిగా నమోదై 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్నట్లు పేర్కొంది.

ఈ నేపథ్యంలో ఆయా సర్వే నంబర్లను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిని కూడా బోర్డు పరిశీలించింది. 1987, 1989, 2001లో వెలువడిన వక్ఫ్ గెజిట్ నోటిఫికేషన్లలోనూ పలు తేడాలు ఉన్నట్లు గుర్తించింది. వాటిని సమగ్రంగా పరిశీలించి, సమన్వయం చేసి సరిచేయాల్సిన అవసరం ఉందని తెలిపింది.

గెజిట్‌లో సవరణలు చేసి, అధికారిక గెజిట్‌లో మార్పులను ప్రచురించాలని కోరుతూ వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శికి జూలై 29న లేఖ పంపారు.

# రైస్ మిల్లుపై విజిలెన్స్ దాడులు.

## సీఎంఆర్ బియ్యం పక్కదారి ఆరోపణలపై విస్తృతంగా సోదాలు.



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:** మండలంలోని ఇంద్రపాలనగరంలో ఉన్న ఓ రైస్ మిల్లుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోదాలు నిర్వహించారు. కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం పక్కదారి పట్టించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. 2023 సంవత్సరం నుంచి మిల్లు పేరు మార్చడం, సీఎంఆర్ బియ్యం కేటాయింపులు, మిల్లింగ్ చేసిన బియ్యం నిల్వలు, ప్రభుత్వానికి అప్పగించిన బియ్యం తదితర అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. గత మూడేళ్లకు సంబంధించిన రికార్డులు, స్టాక్ నిల్వలు, లావాదేవీలను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అలాగే సీఎంఆర్ బియ్యం వ్యవహారంలో అప్పట్లో విధులు నిర్వహించిన సంబంధిత అధికారుల పాత్రపైనా అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. విజిలెన్స్ సోదాలు పూర్తయిన అనంతరం అక్రమాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ప్రగతి బాట.. మారుమూల పల్లెలకు దారులు



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 11:** అమరావతి: మరో నేత్రం రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు, ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించే దిశగా మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలోని మరో 158 ఆవాసాలకు తొలిసారిగా రహదారి సౌకర్యం కల్పించేందుకు పరిపాలన అనుమతుల ప్రక్రియ పూర్తయింది. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.422.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం 347 కిలోమీటర్ల పొడవున 146 రోడ్లు, 19 వంతెనలు నిర్మించనున్నారు. ఐదేళ్లపాటు రహదారుల నిర్వహణ కోసం అదనంగా రూ.24.47 కోట్లు విడుదలయ్యాయి.

రాష్ట్రంలోని మైదాన ప్రాంతాల్లో జనజీవనానికి దూరంగా ఉన్న మారుమూల పల్లెలు, కుగ్రామాలు, ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. ఇప్పటికే 'అడవితల్లి బాట' పేరుతో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలు గిరిశిఖర గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించిన ప్రభుత్వం..






## జగపతి బాబు షాకింగ్ కామెంట్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన లేటెస్ట్ సినిమా పెద్ది. బుచ్చి బాబు సనా తెరకెక్కించిన ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామా జూన్ 04న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. ఐదురోజుల్లోనే రూ. 300 కోట్ల క్లబ్ లో చేరిన పెద్ది సినిమా ఓవరాల్ గా ఇప్పటివరకు రూ. 315 కోట్ల మేర వసూళ్లు రాబట్టింది. కాగా రూరల్ స్పోర్ట్స్ డ్రామా గా తెరకెక్కిన పెద్ది సినిమా రామ్ చరణ్ వన్ మ్యాన్ షో అని చెప్పవచ్చు. అతని తర్వాత ఈ మూవీలో బాగా హైలెట్ అయ్యింది జగ్గూ భాయ్. అప్పల సూరి పాత్రలో ఆయన నటన ఆడియెన్స్ తో కన్నీరు పెట్టించింది. కాగా పెద్ది ప్రమోషన్లలో జగ్గూ భాయ్ కూడా పాల్గొంటున్నాడు. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. విషయమేదైనా ముక్కుసూటిగా మాట్లాడే జగపతి బాబు తాజాగా ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి.నేను సిల్వర్ స్క్రీన్‌పై నటిస్తున్నాను. బయట నటిస్తూ బతకాల్సిన అవసరం నాకు లేదు. నిజానికి 'జీవితంలో నేను అబద్ధం చెప్పలేదు' అని ఎవరైనా చెబితే.. అదే పెద్ద అబద్ధం అవుతుంది. కానీ నిజం చెప్పి కూడా బతకొచ్చు అని నాకు బాగా అర్థమైంది. అందుకే నిజాలు దాచి పెట్టడం, ప్రతి దానికి అబద్దాలు ఆడాల్సిన అవసరమేముంది? అని నిర్ణయించుకున్నాను. అప్పటి నుంచే ఇలా ముక్కు సూటిగా, నిర్మోహమాటంగా మాట్లాడుతున్నాను'. కాగా బతికి ఉండగానే తాను చనిపోయినట్లు వార్తలు రావడంపై జగ్గూ భాయ్ స్పందిస్తూ.. 'సోషల్ మీడియాలో నేను చనిపోయానంటూ తప్పుడు వార్తలు ప్రచారమైన సందర్భాలు కూడా ఉన్నాయి. నా డెడ్ బాడీ పక్కన ఎన్టీఆర్ తో పాటు ఇతర హీరోలు ఏడుస్తున్నట్లుగా ఉన్న ఎడిట్ చేసిన దృశ్యాలను కూడా నెట్టింట వైరల్ చేశారు. కానీ అలాంటి వాటి గురించి నేను ఎప్పుడూ పట్టించుకోలేదు. కొందరు నన్ను చంపేసినా.. నేను మాత్రం నిజాయతీతో జీవిస్తున్నాను' అంటూ తనదైన స్టైల్ లో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జగ్గూభాయ్ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# మామిడి జీడిని పారేస్తున్నారా?

మామిడి పండును ఫలరాజం అని పిలుస్తారు. వేసవి కాలంలో నోరూరించే ఈ పండ్లను తినడానికి ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. అయితే, పండు గుజ్జును ఆస్వాదించిన తర్వాత దాదాపుగా అందరూ టెంకను, లోపల ఉండే జీడిని పారేస్తుంటారు. కానీ, ఆయుర్వేదం, ఆధునిక పరిశోధనల ప్రకారం, మనం పనికిరానిదిగా భావించే మామిడి జీడి అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు అద్భుతమైన నివారణిగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.పోషకాల భాండాగారం: మామిడి జీడిలో శరీరానికి మేలు చేసే ఫైబర్, విటమిన్ ఎ, సి, ఇ, యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో, ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు:

జీర్ణక్రియ, విరేచనాల నివారణ: మామిడి జీడిలో ఉండే అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. డయేరియా, లేదా కడుపు రుగ్మతలకు ఇది రామబాణంలా పనిచేస్తుంది. మామిడి జీడిని ఎండబెట్టి చేసిన పొడిని నీటిలో కలిపి తీసుకోవడం వల్ల విరేచనాల నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది.మధుమేహం, రక్తపోటు నియంత్రణ: ఈ జీడిలో ఉండే బయోయాక్టివ్ కాంపౌండ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. అలాగే, హై బీపీ ఉన్నవారు పరిమిత పరిమాణంలో దీని పొడిని వాడటం వల్ల రక్తపోటు అదుపులోకి వస్తుంది.

గుండె ఆరోగ్యం: మామిడి జీడిలోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తాయి.

మహిళల ఆరోగ్య సమస్యలు: పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే మహిళలకు మామిడి జీడి పొడి ఎంతో మేలు చేస్తుంది. ఈ పొడిని పెరుగులో కలిపి తీసుకోవడం వల్ల ఆ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.



దంతాల బలం: మామిడి జీడి పొడిని ఎండిన మామిడి ఆకుల భస్మంతో కలిపి పళ్ళు తోముకుంటే చిగుళ్ళు, దంతాలు గట్టిపడతాయి.

చర్మ, జుట్టు సంరక్షణ: మామిడి జీడి నుండి తీసే వెన్న చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది. ఇది జుట్టు రాలడాన్ని తగ్గించి, పొడిబారకుండా కాపాడుతుంది.

ఎలా ఉపయోగించాలి?:

మామిడి టెంక లోపలి జీడిని తీసి, బాగా కడిగి, ఎండబెట్టాలి. ఆ తర్వాత దాన్ని మిక్సీ పట్టి పొడి చేసి గాలి చొరబడని సీసాలో భద్రపరుచుకోవాలి. దీనిని అవసరాన్ని బట్టి నీటిలో లేదా పెరుగులో కలిపి వాడవచ్చు. అయితే, ఏదైనా కొత్త ఆహారపు అలవాటును ప్రారంభించే ముందు వైద్యుడిని లేదా ఆయుర్వేద నిపుణుడిని సంప్రదించడం మంచిది.

# ఉదయాన్నే రెండు స్పూన్లు ఇది తీసుకుంటే లైఫంతా జిల్ జిల్ జిగా జిగా..



పూర్వకాలంలో, చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు ఇంటి చిట్కాలతో చికిత్స చేసుకునేవారు. వారి ఆహారపు అలవాట్లు, సంప్రదాయ వైద్య విధానాలు వారి దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యానికి కారణమయ్యాయని ఆయుర్వేద నిపుణులు తరచూ చెబుతుంటారు. మన వంటింట్లో నిత్యం ఉపయోగించే అల్లం, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అల్లంలో ఉండే అనేక పోషకాలు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అందుకే, వీలైన సందర్భాల్లో అల్లం రసం తీసుకోవాలని.. దీనివల్ల ఆరోగ్యవంతంగా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. అల్లం రసం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరంగా తెలుసుకుందాం..అల్లం రసం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా, పరగడుపున అల్లం రసం త్రాగడం చాలా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, భోజనానికి అరగంట ముందు అల్లం రసంలో నిమ్మరసం, ఉప్పు కలిపి తీసుకోవడం వల్ల ఆకలి లేని వారికి కూడా ఆకలి పుడుతుంది.

జ్వరం వచ్చినప్పుడు రెండు చెంచాల అల్లం రసం, రెండు చెంచాల తులసి ఆకుల రసం, ఒక చెంచా తేనె కలిపి రోజుకు మూడుసార్లు, మూడు రోజుల పాటు తీసుకుంటే జ్వరం తగ్గుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

తరచుగా అల్లం రసం త్రాగడం వల్ల క్యాన్సర్ రాకుండా కాపాడుతుందని ఒక అధ్యయనంలో తేలింది. ముఖ్యంగా ఆడవారిలో బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా అల్లం సహాయపడుతుందని, క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొన్నారు.

అల్లం మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. 60 సంవత్సరాలు పైబడిన వారిపై జరిపిన పరిశోధనలో, అల్లం వినియోగం జ్ఞాపకశక్తిని పెంచినట్లు గుర్తించారు. ఇది మెదడు ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతుంది. చదువుకునేవారు, ఉద్యోగస్తులు అల్లం తీసుకోవడం వల్ల ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.వికారం, వాంతులతో బాధపడేవారు ఉల్లిపాయ రసం, అల్లం రసం కలిపి తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. జలుబు, దగ్గు, ఆస్తమా సమస్యలతో బాధపడేవారికి అల్లం టీ చాలా సహాయకారిగా ఉంటుంది. అల్లం శరీరంలో ఇన్ఫెక్షన్లపై పోరాడి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చిన్నచిన్న వ్యాధులు దరిచేరకుండా అల్లం కాపాడుతుంది.

అల్లం ఆడవారిలో నెలసరి సమయంలో వచ్చే నొప్పిని తగ్గిస్తుంది. పరగడుపున అల్లం రసం త్రాగడం వల్ల బద్ధకం, మార్నింగ్ సిక్నెస్ తగ్గుతాయి. అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది, కాబట్టి అల్లం రసం తీసుకోవడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నివారించవచ్చు.

అరికాళ్ళు, అరచేతులు పొటు రాలటం, తిమ్మిర్లు, అధికంగా చెమట పట్టడం వంటి సమస్యలతో బాధపడేవారు అల్లం, జీలకర్ర, బెల్లం సమభాగాలుగా నూరి, ఆ మిశ్రమాన్ని రోజుకు రెండుసార్లు ఉదయం, సాయంత్రం తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

అల్లం నోటి దుర్వాసనను పోగొట్టి, నోటిలోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది, తద్వారా దంతాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అల్లం రసం రక్తంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తనాళాలను శుభ్రం చేసి గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది.

అల్లం రసంలో తేనె కలిపి తీసుకుంటే శృంగార శక్తి పెరుగుతుందని నిపుణులు పేర్కొన్నారు. ఇది మగవారిలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుందని, తద్వారా భార్యాభర్తల జీవితం ఆనందంగా ఉండేలా చేస్తుందని ఒక అధ్యయనంలో తేలింది.

అల్లం రసం ఎలా తీసుకోవాలి..?


ఇలా అల్లం అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన ఒక అద్భుతమైన సహజ ఔషధం.. అయితే.. అల్లం రసం రోజుకు మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. నేరుగా తీసుకుంటే.. ఒకటి లేదా రెండు స్పూన్లు సరిపోతుంది. ఇది వేడి ప్రభావంతో ఉండటంతోపాటు.. ఘాటైన రసం కాబట్టి, నేరుగా తాగకుండా గోరువెచ్చని నీటిలో లేదా తేనె, నిమ్మరసం కలుపుకుని ఉదయాన్నే పరగడుపున తీసుకోవడం మంచి ఫలితాలను ఇస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నాయి.

ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే ఏమైని సమస్యలుంటే.. నేరుగా ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# తెల్ల జామ, ఎర్ర జామ.. హెల్త్‌కి ఏది బెస్ట్?

మధుమేహంతో బాధపడేవారు ఎర్ర జామ తినాలా? లేదా రోగ నిరోధక శక్తి కోసం తెల్ల జామ తీసుకోవాలా? ఇటువంటి సందేహాలు చాలామందికి ఉంటాయి. ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఆదర్శ గౌడ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ రెండు రకాల జామకాయలు మన శరీర అవసరాలకు అనుగుణంగా వేర్వేరు ప్రయోజనాలను అందిస్తాయి. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు ఎలా మేలు చేస్తుంది? తెల్ల జామ మహిళల ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? ఈ రెండు రకాల జామకాయల మధ్య ఉన్న పోలికలు, భేదాలేంటో తెలుసుకుందాం..తెల్ల జామ: రోగ నిరోధక శక్తికి రారాజుజామకాయ ఏ రంగులో ఉన్నా దానిలోని పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అయితే, మీరు తీసుకునే జామకాయ రకం మీ ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. తెల్ల జామకాయలు ఎంతో రుచిగా, తీయగా ఉంటాయి. వీటిలో స్టార్చ్, గింజలు మరియు చక్కెర శాతం ఎక్కువే. ఇందులో ఉండే విటమిన్ సీ రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో అత్యుత్తమంగా పనిచేస్తుంది.పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంలో తెల్ల జామ సహాయపడుతుంది. ఇది చర్మ కణాలకు హైడ్రేషన్‌ని అందించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో తోడ్పడతాయి.ఎర్ర జామ: షుగర్ పేషెంట్లకు వరంఎర్ర జామకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది, చక్కెర మరియు స్టార్చ్ తక్కువగా ఉంటాయి. ఇందులోని ఎరుపు రంగుకు కారణం 'లైకోపీన్' అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇందులో చక్కెర కంటెంట్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారికి ఎర్ర జామ చాలా మంచిది. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు రక్షణగా నిలుస్తుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, విటమిన్ ఏ మరియు ఒమేగా-3, 6 ఫ్యాటీ ఆమ్లాలను కలిగి ఉంటుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కని ఎంపిక.

తీసుకోవాల్సిన జాగ్రత్తలుజామకాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, కొన్ని



సందర్భాల్లో జాగ్రత్త అవసరం. ఒకవేళ మీరు రక్తంలో చక్కెరను తగ్గించే మందులు వాడుతుంటే, జామ తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే, ఏదైనా శస్త్రచికిత్స జరిగిన తర్వాత వెంటనే జామ పండ్లు తినకూడదు, ఎందుకంటే ఇది రక్తస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది మరియు గాయం మానడం ఆలస్యం కావచ్చు. ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా తెల్ల జామ లేదా ఎర్ర జామను ఎంచుకోండి. తెల్ల జామ రోగ నిరోధక శక్తికి బెస్ట్ అయితే, ఎర్ర జామ డయాబెటిస్, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. సహజ సిద్ధమైన ఈ జామ పండ్లతో మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి!

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.